నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
గురువారం 26, జనవరి 2023 16 పేజీలు



# గ్రామపంచాయతీ భవనంతోనే గ్రామ అభివృద్ధి

ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి



2లో...




- టికెట్ కొరకు పెరుగుతున్న ఆశావాహులు
- తనకే సీటు అంటూ ఎవరికి వారే ప్రచారం
- నేతల మధ్య పొసగని సఖ్యత
- పోటా పోటీగా బలప్రదర్శనలు
- టీపీసీసీ నకిరేకల్‌లో ఎవరు వైపు మొగ్గనుందో?
- అయోమయంలో నకిరేకల్ హస్తం శ్రేణులు

2 లో..

# హస్తవ్యస్తం

## నకిరేకల్ కాంగ్రెస్ పార్టీలో కుమ్ములాటలు



నకిరేకల్, ప్రభాతవార్త

నల్లగొండ జిల్లాలోని నకిరేకల్ నియోజకవర్గం ఒకప్పుడు కమ్యూనిస్టు పార్టీలకు కంచుకోట. కాంగ్రెస్, కమ్యూనిస్టు, టిడిపిల హోరాహోరీ పోరుతో జిల్లా రాజకీయ యవనికపై నకిరేకల్ ఓ చెరగని సంతకం.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఉన్నప్పుడు కమ్యూనిస్టు కురువృద్ధుడు నర్రా రాఘవరెడ్డి, కాంగ్రెస్ నేత నేతి విద్యాసాగర్, టిడిపి సీనియర్ నేత కటికం సత్తయ్యగౌడ్, సీనియర్ నేత నోముల నరసింహయ్య వంటి మహామహ నేతలను అందించిన ప్రాంతం నకిరేకల్. ఎందరో నాయకులకు రాజకీయ ఓనమాలు నేర్పిన నకిరేకల్‌కు రాష్ట్రంలో ఒక ప్రత్యేకమైన స్థానం ఉందని చెప్పొచ్చు. నర్రా రాఘవరెడ్డి, నోముల నర్సింహయ్య అనంతరం కాంగ్రెస్ కంచుకోటగా మారిన నకిరేకల్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా తన ఉనికిని చాటుకుని కాంగ్రెస్ పార్టీ జెండాను నకిరేకల్‌పై ఎగురవేసింది. కానీ ప్రస్తుతం ఇక్కడ కాంగ్రెస్ పరిస్థితి అంత ఆశాజనకంగా లేదని అంటున్నారు రాజకీయ విశ్లేషకులు.

# సంక్షోభంలో పత్తి రైతు

## గిట్టుబాటు ధర లేక ఆందోళన



మర్రిగూడ, ప్రభాతవార్త

గిట్టుబాటు ధర లేకపోవడంతో పత్తి రైతులు సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నారు. అతివృష్టి వలన పంట దిగుబడి తగ్గడమే కాకుండా మార్కెట్‌లో గిట్టుబాటు ధర లేక అవస్థలు పడుతున్నారు. మర్రిగూడ మండలంలో ఈ ఏడాది 39,120 ఎకరాలలో పత్తి పంటను సాగు చేశారు. ఒక్క ఎకరానికి ఇంచు మించు 10-12 క్వింటాళ్ల పత్తి దిగుబడికి బదులుగా అతివృష్టి కారణంగా 4-5 క్వింటాళ్లు మాత్రమే దిగుబడి చేతికందింది. అంతే కాక మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో కూలీలు నిమగ్నం కావడంతో పత్తి సేకరించడంలో కొంత జాప్యం జరిగింది. గతంలో పత్తి పంట గరిష్ట ధర క్వింటాలుకు రూ. 9200 ఉన్న ధర ఒక్కసారిగా రూ. 7700కు పడిపోయింది. దీంతో రైతులు తాము పెట్టిన పెట్టుబడి కూడా రాకపోవడంతో నష్టాల బారిన పడే ప్రమాదం ఉంది.

# నిబంధనలకు తూట్లు

- పర్యావరణాన్ని హరించేస్తున్న బొగ్గుబట్టీలు
- పట్టించుకోని అధికారులు
- అక్రమార్కులకు కాసులు కురిపిస్తున్న అక్రమ బొగ్గు వ్యాపారం

మోతె, ప్రభాతవార్త:

పర్యావరణాన్ని హరించేస్తూ బొగ్గుబట్టీల వ్యాపారం మోతె మండలంలో జోరుగా సాగుతోంది. వారి వ్యాపారం మూడు పువ్వులు



# ప్రమాదకరంగా.. మూలమలుపులు

నడిగూడెం, ప్రభాతవార్త : గ్రామాలకు వెళ్లే రహదారులు ఎక్కువ శాతం ఇరుకుగా మారి మూల మలుపులు ప్రమాదకరంగా తయారయ్యాయి. మూల మలుపుల వద్ద అధికారులు కనీసం ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం శోచనీయం. కొన్ని చోట్ల బోర్డులు ఏర్పాటు చేసినప్పటికీ తుప్పుపట్టిపోయాయి. మరికొన్ని విరిగి నేలకొరిగాయి. కొత్తగా ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం, వాటి నిర్వహణ సరిగా లేకపోవడం తదితర కారణాలతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.

- గ్రామాల్లో కానరాని ప్రమాద హెచ్చరిక బోర్డులు
- రోజు రోజుకూ పెరుగుతున్న వాహనాల రద్దీ
- ఇరుకు రహదారులను విస్తరించాలంటున్న ప్రయాణీకులు



2 లో..



# హస్తవ్యస్థం

**(మొదటి పేజీ తరువాయి..)**

కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్లగొండ జిల్లాలో హస్తం పార్టీకి పెద్ద దిక్కుగా ఉన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్ ముఖ్య అనుచరుడుగా ఉన్న చిరుమర్తి లింగయ్య 2019 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నుండి గెలిచి కాంగ్రెస్ పట్టు తగ్గలేదని నిరూపించాడు. కానీ గుంపులో గోవిందయ్యాలగా ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హస్తనికి హ్యాండిచ్చి కారెక్కడంతో కాంగ్రెస్ కథ అడ్డం తిరిగింది. లీడర్ పార్టీ మారినా క్యాడర్ పార్టీని పట్టుకుని ఉందని భావిస్తున్న తరుణంలో నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్యనేతలు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యతో టచ్‌లో ఉన్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే నల్లగొండ జిల్లాకే చెందిన మరో రాజకీయ కురువృద్ధుడు, మాజీ సీఎల్పీ నేత, కుందూరు జానారెడ్డి ముఖ్య అనుచరుడు కొండేటి మల్లయ్య ఇక్కడి నుండి మూడు దఫాలుగా ఎమ్మెల్యే టికెట్ ఆశించినా అవకాశం దక్కలేదు. ప్రస్తుతం ఆయన కాంగ్రెస్ నియోజకవర్గ వ్యాప్తంగా పర్యటిస్తూ హస్తం అభ్యర్థి నేనే అంటూ పలు కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటూ దూసుకెళుతున్నాడు. కోమటిరెడ్డి బ్రదర్స్ అనుచరుడైన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గులాబీ గూటికి చేరాక మరో ముఖ్య అనుచరుడు దైద రవీందర్ కూడా కోమటిరెడ్డి బ్రదర్స్ అండతో పార్టీ టిక్కెట్ తనకేనంటూ పార్టీలో వివిధ కార్యక్రమాలతో హడావుడి చేస్తూ, ఎంతోమందికి సహాయం చేస్తూ ఎమ్మెల్యే టికెట్ కోసం గట్టిగానే పోటీ పడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. హస్తంలో పార్టీలో ఇప్పటికే ఈ ఇద్దరి నేతల మధ్య వర్గపోరు ఓ స్థాయిలో నడుస్తుంది. అయితే ఈ ఇద్దరిలో అధిష్టానం ఎవరికి టిక్కెట్ ఇస్తుందో,ఎవరికి సహకరించాలో తెలియక పార్టీ శ్రేణుల్లో అయోమయం నెలకొంది. ఇక ఇదే నియోజకవర్గానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, తెలంగాణ ఇంటి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చెరుకు సుధాకర్ కూడా నకిరేకల్ టిక్కెట్ కోసం కాంగ్రెస్ పెద్దలతో మంతనాలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. తన ఇంటి పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేసిన ఆయనకు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చినట్టు తెలుస్తోంది. దీంతో చెరుకు సుధాకర్ ఎస్సీలకు రిజర్వుడు కోటాలో తన భార్య చెరుకు లక్ష్మిని బరిలో దింపుతున్నట్లు పుకార్లు షికార్లు చేస్తున్నాయి. దీనితో నకిరేకల్ హస్తంలో ఈసారి ట్రైయాంగిల్ పోరు తప్పేలా లేనట్లుంది. అయితే టీపీసీసీ ఆదేశాల మేరకు పార్టీ కార్యాచరణ అత్యంత శరవేగంతో ముందుకు దూసుకుపోతూ పలు కార్యక్రమాలకు శ్రీకారం చూడుతూ వివిధ కార్యక్రమాలను కూడా చేపట్టింది. అయితే ఈ నియోజకవర్గం నుండి ఇప్పటికైతే ఇద్దరు నేతలు మాత్రమే కాంగ్రెస్ క్యాడర్ ను కలుస్తూ ఎవ్వరికి వారే యమునా తీరే అన్న చందంగా పోటాపోటీగా కార్యక్రమాలకు హాజరౌతూ టికెట్ డిక్లరేషన్ కోసం ఉత్కంఠ భరితంగా ఎదురుచూస్తున్నట్లు తెలుస్తుంది. దైద రవీందర్ వర్సెస్ కొండేటి మల్లయ్య రాబోయే సాధారణ ఎన్నికల్లో నకిరేకల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే టికెట్ తనకంటే తనకే అని పోటాపోటీగా ప్రచారం చేసుకుంటూ పార్టీ ఇచ్చిన కార్యక్రమాల్లో హడావుడి చేస్తున్నారు. నకిరేకల్ పట్టణానికి చెందిన మాజీ ఎమ్మెల్యే దైద సుందరయ్య వారసునిగా తాను కూడా ప్రజలకు సేవ చేస్తానని దైద రవీందర్ చెబుతుంటే, ఇదే నియోజకవర్గానికి చెందిన తాను కూడా కాంగ్రెస్ నుండి టికెట్ ఆశిస్తూ పార్టీ సీనియర్ నాయకుడిగా జానారెడ్డి అండదండలతో పని చేస్తున్నానని,పార్టీలో సీనియర్ నేతగా మూడు దఫాలుగా నకిరేకల్ కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థిగా ఎదురు చూస్తున్నానని,మూడు దఫాలుగా పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తూ పార్టీ అధిష్టానం మేరకు ఎవరితో కలిసి పని చేయాలన్నా కలిసి పనిచేశానని,కాంగ్రెస్ లో వర్గ భేదాలు ఏమైనా ఉండొచ్చు కానీ,టిపిసిసి ఆదేశానుసారం పార్టీ నియమనిబంధనలకు కట్టుబడి పని చేస్తానని కొండెటి మల్లయ్య అంటున్నారు. ఇలా ఉంటే మరో తలనొప్పి ఇంటి రూపంలో హస్తాన్ని అతలాకుతలం చేస్తుంది. ఇంటి పార్టీని కాంగ్రెస్లో విలీనం చేశానని, టికెట్ నాకేనని ఇంటి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ చెరుకు సుధాకర్ రంగంలోకి వస్తున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ ఉద్యమ కాలంలో ఉద్యమకారుడిగా పేరు ప్రఖ్యాతులు సంపాదించిన డాక్టర్ చెరుకు సుధాకర్, కేసీఆర్ తో పడక తెలంగాణ ఇంటి పార్టీ స్థాపించారు. అనుకున్న స్థాయిలో పార్టీకి గుర్తింపు రాకపోవడంతో కాంగ్రెస్ అధిష్టానంతో చర్చలు జరిపి ఇంటి పార్టీని కాంగ్రెస్లో విలీనం చేసిన విషయం విదితమే.

**అయోమయంలో క్యాడర్...**

వరంగల్ డిక్లరేషన్ తో పార్టీని అధికారంలోకి తీసుకురావాలని రాహుల్ ప్రకటించడంతో క్యాడర్ లో జోష్ పెరిగింది. దీంతో పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తెలంగాణ వ్యాప్తంగా విస్తృత ప్రచారం చేపట్టి పార్టీకి లాభం చేకూర్చని ప్రకటించారు.కానీ,నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ లీడర్ లు మాత్రం అంటి ముట్టనట్లు వ్యవహరిస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. వీరి వ్యవహారంతో కాంగ్రెస్ కేడర్ అయోమయ పరిస్థితిలో పడింది.సమావేశాలు సభలు ఏకతాటి మీద నిర్వహిస్తామని చెప్పి కార్యక్రమాలను నిర్వహించకపోవడం క్రింది స్థాయి నాయకులకు రుచించడం లేదు. ఏదైనప్పటికీ లీడర్లు వ్యవహార తీరుతో జిల్లాలో పార్టీకి భంగపాటు తప్పదని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇదంతా చూస్తుంటే నకిరేకల్ నియోజకవర్గ హస్తం పార్టీలో నేతలే కాదు వారి చేతిలో రేఖలు కూడా కలిసేలా లేవని నియోజకవర్గ ప్రజలు మాట్లాడుకుంటున్నారు. ఈ కలహాల కాపురాన్ని అధిష్టానం ఎలా అధిగమిస్తుందో చూడాలి మరి!!.

# ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

**మట్టంపల్లి జనవరి 25 ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట ్టపల్లిరావు,కార్యనిర్వ హణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మి నర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సంక్షోభంలో పత్తి రైతు

**(మొదటి పేజీ తరువాయి..)**

మార్కెట్‌లో పత్తి ధర పెరిగిన తరువాత అమ్ముకోవచ్చనే ఉద్దేశ్యంతో పత్తిని ఇళ్లలోనే నిల్వ ఉంచారు. రైతన్నలు, కౌలు రైతులు, సన్న, చిన్నకారు రైతులు సైతం పత్తిని అమ్ముకోలేక పెట్టుబడుల కోసం చేసిన అప్పులు తీర్చుకోలేక ఒత్తిడిలో నలిగిపోతున్నారు. ఇదే అదునుగా భావించిన మధ్య దళారీలు రైతులను ప్రలోభాలు, మాయమాటలకు గురి చేస్తూ తక్కువ ధరలకు కొనుగోలు చేస్తూ రైతులను ఆర్థికంగా నష్టపరుస్తున్నారు. మార్కెట్‌లో ధరలు రావని మాయమాటలు చెబుతూ తక్కువ ధరలకు కొనుగోలు చేస్తున్నారు. సంబంధిత అధికారులు, ప్రభుత్వం స్పందించి పత్తికి గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కంచుకట్ల సుభాష ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులు తమ అప్పుల ఊబి నుండి కాపాడేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

# గ్రామపంచాయతీ భవనంతోనే గ్రామ అభివృద్ధి

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

ముఖ్యమంత్రి దత్తత గ్రామమైన వాసాలమర్రిలో గ్రామపంచాయతీ నూతన భవన శంకుస్థాపనతోనే గ్రామ అభివృద్ధి మొదలైందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రమేల సత్పతిలు అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన శంకుస్థాపనతో మొదలైన పనులు అంచలు అంచలుగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు అభివృద్ధి పనులు జరుగుతాయని అన్నారు. నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి 20 లక్షల వ్యయంతో నిర్మిస్తున్నట్లు, మోడల్ గ్రామపంచాయతీ భవనానికి ఇట్టి నిధులు సరిపోవని ఉద్దేశంతో ప్రభుత్వ విఫ్ తన నియోజకవర్గ నిధుల నుండి రూ.10 లక్షలు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. దీనితో రూ.30లక్షల మంజూరు అయినట్లు తెలిపారు. గ్రామంలో లేఅవుట్ ప్రకారంగా ఇండ్ల నిర్మాణములో ఖాళీ స్థలాలు నష్టపోయిన వారికి 289 సర్వే నెంబర్లు 11 ఎకరాల్లో నష్టపోయిన వారికి స్థలాలను ఇస్తున్నట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం గ్రామ అభివృద్ధి అన్ని విధాలుగా జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి, ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్‌నాయక్, జెడ్పి వైస్ చైర్మన్ బిక్కు నాయక్, సర్పంచ్ పోగుల ఆంజనేయులు, ఎంపీటీసీ పలుగుల నవీన్‌కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, మండల స్పెషల్ ఆఫీసర్ జినుకల శ్యాంసుందర్, డిపిఓ సునంద, పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, వైస్ ఎంపీపీ మహాదేవుని శ్రీనివాస్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపరెడ్డి నరేందర్‌రెడ్డి, ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, డిఈ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో మానే ఉబాదేవి, ఎంపీఓ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఏఎంసీ డైరెక్టర్ బద్ధు నాయక్, పిఎసిఎస్ డైరెక్టర్ కోంద్రముత్యాలు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు తూట్లు

**(మొదటి పేజీ తరువాయి..)**

ఆరుకాయలన్న చందంగా కొనసాగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం హరితహారం కార్యక్రమంతో పెద్ద ఎత్తున పచ్చదనాన్ని పెంపొందిస్తుంది. దీనికి అనుగుణంగానే ప్రతి గ్రామంలో వేల సంఖ్యలో మొక్కలు నాటుతున్నారు. దీంతో పచ్చదనం అల్లుకుంటుంది. ఇదే అదునుగా భావించిన అక్రమ వ్యాపారులు బొగ్గు బట్టీలు నిర్వహణ, అక్రమ కలప రవాణాకు తెరలేపారు. ఒక పక్క మండల స్థాయి అధికారులతో పాటు, కాలుష్య నియంత్రణ శాఖ నుంచి అనుమతులు పొంది బట్టీలను పెట్టుకోవాల్సి ఉన్నా ఏ శాఖ నుండి అనుమతులు తీసుకోకుండా ఇష్టారాజ్యంగా బొగ్గు బట్టీలు నిర్వహిస్తున్నారు. మండలంలోని బొడబండ్లగూడెం, బుర్కచర్ల, రావిపహాడ్, రావికుంట తండ గ్రామాలలో బొగ్గు వ్యాపారం కొనసాగిస్తున్నారు. పచ్చని చెట్లను నరికి గుట్టగా పేర్చి బొగ్గును తయారు చేస్తున్నారు. నిబంధనలకు తూట్లు పొడుత్తూ బట్టీలు పేరుస్తున్నారు. దీంతో గ్రామ ప్రజలకు తీవ్ర ఆటంకం ఏర్పడుతోంది. అసలే శీతాకాలం దట్టమైన పొగ మంచు కమ్ముకుంటున్న సమయంలో పొగతో ప్రజలకు శ్వాస తీసుకోవడంతో ఇబ్బందులు తలెత్తే ప్రమాదం పొంచి ఉంది.

**ప్రకృతి వనం పక్కనే బొగ్గుబట్టి:**

లక్షల రూపాయలు ఖర్చు చేసి గ్రామంల్లో ప్రకృతి వనాలను నిర్మించి గ్రామంల్లో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించిన లక్ష్యంతో ముందుకు సాగుతుంది. ఇదిలా ఉంటే దానికి బిన్నంగా రావికుంట తండా గ్రామంలో ప్రకృతి వనం పక్కనే బొగ్గుబట్టి పెట్టడం దానికి బిన్నంగా రావికుంట తండా గ్రామంలో ప్రకృతి వనం పక్కనే బొగ్గుబట్టి పెట్టడం దానికి అటవీశ్శాఖ అధికారులు కానీ, ప్రజాప్రతినిధులు కానీ, గ్రామ అదికారులుగాని, మండల అధికారులు గాని పట్టించుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి.

**చెట్లను నరికేస్తున్న వారిపై చర్యలేవి:**

మండలంలోని పలు గ్రామాలకు చెందిన కొందరు వ్యక్తులు నిత్యం అక్రమ కలప రవాణా చేస్తూ వ్యాపారంగా మార్చుకున్నారు. ఎస్సారెస్పీ కాలువ వెంట ఉన్న, కానుగ, వేప చింత, సర్కారు తుమ్మలు వంటివి సైతం వదలకుండా నరికి లారీల్లో, ట్రాక్టర్‌లో లోడ్ చేసి పట్టణాలకు, హోటల్స్ విక్రయిస్తూ లక్షలు సంపాదిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పర్యావరణానికి హానీ తలపెడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

**నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు : రాజు, అటవీ శాఖ సెక్షన్ ఆఫీసర్**

మండలంలో బోడ బండ్లగూడెం గ్రామంలో బొగ్గుబట్టీ నిర్వాహకులకు బర్నింగ్ లైసెన్స్ ఉంది. బర్నింగ్ లైసెన్స్‌లో ఉన్న నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.

# ప్రమాదకరంగా మారిన మూలమలుపులు

**(మొదటి పేజీ తరువాయి..)**

ఇరుకు రహదారులు విస్తరణకు నోచుకోవడం లేదు. మూల మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు లేకపోవడం, తెలియని ప్రయాణీకులు సమస్యలను ఎదుర్కొంటున్నారు. పట్టణ ప్రాంతాలకు వెళ్లే ప్రధాన రహదారులపై హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినట్లే గ్రామీణ ప్రాంతాల్లోని రహదారులపై ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశమున్న చోట సదరు బోర్డులు ఏర్పాటు చేయకపోవడం పట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిధుల కొరత కారణంగా కనీసం రహదారులపై ఏర్పడిన గుంతలను పూడ్చేందుకు ప్యాచ్ వర్క్‌లు కూడా చేయలేకపోతున్నామని మండల పరిషత్ సర్వసభ్య సమావేశాల్లో సంబంధిత అధికారులు పేర్కొంటున్న సంగతి తెలిసిందే. సిబ్బంది కొరత కూడా కొంత మేరకు రోడ్ల నిర్వహణ అధికారులకు భారంగా పరిణమించింది. రాష్ట్రంలో 594 రెవిన్యూ మండలాలు, 12769 గ్రామాలు ఉన్నాయి. ప్రతి గ్రామం నుండి మండల కేంద్రానికి రోడ్డు సౌకర్యం ఉంది. ఎంతో మంది నిత్యం ఆయా గ్రామాల నుండి మండల కేంద్రాలకు వివిధ పనుల నిమిత్తం వచ్చి వెళ్తుంటారు. ఇరుకు రహదారులకు తోడు మూలమలుపులు ప్రమాదకరంగా తయారయ్యాయి. కొన్నిసార్లు ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ఢీకొట్టుకునే పరిస్థితులు నెలకొంటున్నాయి. మూలమలుపుల వద్ద ప్రమాద



హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పిస్తే కొంత మేరకు ప్రమాదాలను నివారించవచ్చని పలువురు అభిప్రాయపడుతున్నారు. రాత్రి వేళల్లో తెలియని వారు మూల తిరుగుళ్ల వద్ద ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రతి సంవత్సరం జనవరిలో రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ వారోత్సవాల్లో అధికారులు ప్రజలకు రోడ్డు భద్రతా చర్యలపై అవగాహన కల్పిస్తారు. ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేస్తారు. కానీ గ్రామాలకు వెళ్లే రహదారులపై ఉన్న మూలమలుపుల వద్ద, ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో ప్రమాద హెచ్చరిక బోర్డులు ఎందుకు ఏర్పాటు చేయడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. పెరుగుతున్న రద్దీకనుగుణంగా ఇరుకు రహదారులు కూడా విస్తరించాలంటున్నారు. ఎదురుగా వచ్చే భారీ వాహనాలను తప్పించుకోని వెళ్లలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఏది ఏమైనప్పటికీ ముమ్ముందు మరింత రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున ప్రమాదాలు చోటుచేసుకోకుండా అధికారులు స్పందించి ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్నారు. ఇరుకు రహదారులకు తోడు కంప చెట్లు గుబురుగా పెరగడంతో రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. వర్షాకాలంలో కంపచెట్లు రోడ్డుకు ఇరువైపులా మరింత గుబురుగా పెరగడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించని పరిస్థితి నెలకొంటుంది. ఈ క్రమంలో అధికారులు కంపచెట్లను కూడా తొలగించి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

# తెలంగాణ ఉద్యకారుడు నారాయణకు సంతాపం

**ఆత్మకూర్ఎస్, జనవరి 25, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గట్టికల్ గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమ కారుడు బీఆర్ఎస్ నాయకుడు, మన్నూరి నారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం గ్రామంలో సంతాప కార్యక్రమానికి బీఆర్ఎస్ జిల్లా నాయకులు కాకి కృపాకర్‌రెడ్డి హాజరై సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా నారాయణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నెమ్మికల్లు మాజీ సర్పంచి గోపగాని సత్యం, బొప్పారం మాజీ సర్పంచి బాషపంగ్ సత్యం, గంపల లింగయ్య, పేరం రాములు, నారగాని రాములు, శంకర్‌నాయక్, బిక్కు సుందర్, కొణతం వెంకట్‌రెడ్డి, పొన్నం శ్రీను, ఏపూర్ మహ్మద్, బొల్లికొండ బిక్షం, బీరవెల్లి రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



**సంకినేని పరామర్శ:**
తెలంగాణ ఉద్యమ కారుడు బీఆర్ఎస్ నాయకులు, మన్నూరు నారాయణ కుటుంబాన్ని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర్‌రావు బుధవారం గట్టికల్‌లో పరామర్శించారు. నారాయణ కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. వారివెంట నాయకులు పందిరి రాంరెడ్డి, సంద్యాల సైదులు, మోనంది లింగయ్య, మల్లయ్య, కోటేస్, పాయిలి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పెరిగిన పోస్టల్ వడ్డీ రేట్లను సద్వినియోగం చేసుకోవాలి

## సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ సందీప్

**పెన్‌పహాడ్, జనవరి 25, ప్రభాతవార్త:**



దేశ వ్యాప్తంగా ఈ సంవత్సవం తపాలా శాఖలో అన్ని పోస్టల్ పథకాలకు వడ్డీరేట్లు భారీగా పెరిగాయని ఆ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పోస్టర్ హుజూర్‌నగర్ సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ జి. సందీప్ కోరారు. బుధవారం మండల పరిధిలోని లింగాల గ్రామంలో బ్రాంచ్ పోస్టల్ ఆఫీస్‌ను ఆకస్మికంగా సందర్శించి మాట్లాడారు. బారత ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని వినియోగించుకోని పొదుపు పథకాల్లో బాగస్వాములు కావాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి మూడు నెలలకు ఒకసారి వడ్డీ రేట్లను సవరిస్తుందని ఇందులో బాగంగా జనవరి 1,2023 నుండి పోస్ట్ ఆఫీస్ వడ్డీ రేట్లు బారీగా పెంచిందని వాటికి సంబంధించిన వివిధ పతకాల వడ్డీ రేట్ల వివరాలను వెల్లడించారు. పెరిగిన వడ్డీ రేట్లు ప్రజలకు తెలిపేందుకు ఈ నెల 28,29, డివిజన్ వ్యాప్తంగా అన్ని పోస్ట్ ఆపీస్‌ల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు ఇన్స్పెక్టర్ సందీప్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఒజీ కోటయ్య, బీపీఎంలు, ఏబీపీఎంలు పాల్గొన్నారు.

# గర్భకోశ వ్యాధుల నివారణపై రైతులు దృష్టి సారించాలి

## నల్లు రామచంద్రారెడ్డి

**తుంగతుర్తి, జనవరి 25, ప్రభాతవార్త:**



పశువులకు సోకే గర్భకోశ వ్యాధులపై రైతులు దృష్టి సారించాలని సర్పంచుల పోరం మండల అద్యక్షులు నల్లు రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని గానుగుబండ గ్రామంలో ఏర్పాటు చేసిన గర్భకోశ వ్యాధుల నివారణ చికిత్స వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. దేశానికి రైతు వెన్ను ఎముక లాంటి వాడని రైతుల వద్ద ఉండే పశువులకు సోకే వ్యాధులపై జాగ్రత్త వహించాలన్నారు. ఈ సందర్భంగా 46 పశువులకు చికిత్స చేయడంతో పాటు 22 దూడలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారులు డాక్టర్ రవిప్రసాద్, డాక్టర్ నరేష్, డాక్టర్ మమత, డాక్టర్ ఆసిఫాతో పాటు గోపాలమిత్ర శ్రీనివాస్‌రెడ్డితో పాటు రైతులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించిన డిప్యూటి డిఎంహెచ్ఓ


**నూతనకల్, జనవరి 25, ప్రభాతవార్త:**



రెండో విడత కంటి వెలుగును ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటి డిఎంహెచ్ఓ హర్షవర్ధన్ కోరారు. బుధవారం మండల కేంద్రంలోని కంటి వెలుగు శిబిరాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పరీక్షల తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిరోజు 140 మందికి తప్పకుండా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించాలని వైద్యులకు సూచించారు. కంటి పరీక్షలకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అవసరమైన ప్రతి ఒక్కరికి అద్దాలను మందులను పంపిణీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీను, మండల వైద్యాదికారి ఆశ్రీత, తారమ్మ, మాణిక్యమ్మ, జ్యోతి, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆయుష్మాన్ భారత్‌లో నమోదు చేసుకోవాలి

**హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 25 ప్రభాతవార్త**



తెల్ల రేషన్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరు కేంద్ర ం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ పథకంలో రేషన్‌కార్డు నెంబర్ నమో దు చేసుకోవాలని సీతారాంపురం గ్రామసర ్పంచ్ అద్దంకి సైదేశ్వరరావు తెలిపారు. బుధవారం మండలపరిధిలోని సీతారాంపురం కెవైసి సెంటర్‌లో నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన వారందరు కెవైసి చేయించుకొని ఆయుష్మాన్ భారత్ ద్వారా రూ.5లక్షల వరకు వైద్య సదుపాయం పొందవచ్చునని తెలిపారు.రాష్ట్రంలో ఆరోగ ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ స్కీంలను కలిపి అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిఎస్‌సి ఆపరేటర్ గొటి ్టముక్కల రాజు, కార్యదర్శి సుస్మిత, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఆర్టీసీలో ప్రయాణం సురక్షితం

## ఏడిసీ రాఘవులు

**మోతె, జనవరి 25, ప్రభాతవార్త:**



ఆర్టీసీలో ప్రయాణం సురక్షితమని సూర్యాపేట డిపో ఏడీసీ రాఘవులు, ఎల్ఓకె సుధాకర్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో సూర్యాపేట ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో ఆర్టీసీ కళాజాత బృందం ఆర్టీసీ యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. ప్రయాణంలో ప్రైవేట్ వాహనాల కన్నా ఆర్టీసీ బస్సులో ప్రయాణించడం ప్రమాణికులకు సురక్షితమని వారు తెలిపారు. ఆర్టీసీ ప్రయాణికులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని, తక్కువ ధరకు బస్సుపాస్, పెళ్లిళ్లకు, శుభకార్యాలకు తక్కువ ధరకే బస్సులు అద్దెకివ్వడం జరుగుతుందని, టీఎస్ఆర్టీసీ బస్సులలో ప్రయాణించే వారికి తిరుమల ప్రత్యేక దర్శనం టికెట్స్ పొందవచ్చు అని తెలిపారు. కార్గో పార్సిల్స్ ద్వారా చౌకైన ధరకు రవాణా సదుపాయం కల్పిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కళాజాత బృందం ఆటపాటలతో ప్రజలను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సంపత్, డబ్ల్యూ బి. రమేష్, ఎస్‌డిఐ గని తదితరులు పాల్గొన్నారు.

# బియ్యం అందజేత

**నూతనకల్, జనవరి 25, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని ఎడవెల్లి గ్రామానికి చెందిన ఏర్పుల వీరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో బుధవారం వారి కుటుంబాన్ని పరామర్శించి తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్ ఆదేశాను సారం కింటా బియ్యాన్ని ఆ కుటుంబానికి టీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు గాజుల తిరుమల్ రావు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొచ్చర్ల బాబు, బొడ్డు వెంకన్న, వెంకటేశ్వరరావు, జ్యోతి, తలారి భద్రయ్య, గాజుల ఆంద్రయ, వెంకన్న, చిరంజీవి, సుదర్శన్, వెంకన్న, కృష్ణ, కట్టం వెంకన్న, బాబు, బుచ్చయ్య, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాస్ మృతికి నివాళి

**అర్వపల్లి, జనవరి 25, ప్రభాతవార్త:**



అర్వపల్లి గ్రామానికి చెందిన కొప్పోజు శ్రీనివాస్ మృతి చెందారు. జడ్పిటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ శ్రీనివాస్ బౌతికాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సబ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బైరబోయిన సునితా రామలింగయ్య, ఎంపీటీసీ కనుకు పద్మశ్రీనివాస్, దేవాలయ చైర్మన్ చిల్లంచెర్ల విద్యాసాగర్, ఉపసర్పంచ్ పులిచెర్ల ప్రభాకర్, బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కడారి నరేస్, బీఆర్ఎస్ నాయకులు బైరబోయిన పెద్దులు, బైరబోయిన వెంకన్న, బిక్షం, ఉషయ్య తదితరులు పాల్గొన్నారు.

## యువకుడి అదృశ్యం

*మునగాల, జనవరి 25 ప్రభాతవార్త*

మండల పరిధిలోని నేలమర్రి గ్రామానికి చెందిన బాషపంగు ప్రణయ్‌కుమార్ గత మూడు రోజుల క్రితం అదృశ్యమైనట్లు ఎస్ఐ లోకేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన ప్రణయ్‌కుమార్ ఐటిఐ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడని, మానసిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉండే ప్రణయ్‌కుమార్ ఈ నెల 23న ద్విచక్రవాహనంపై బయటకు వెళ్లాడని తరువాత ఇంటికి తిరిగి లేదన్నారు. బంధువులు, స్నేహితుల ఇళ్లల్లో ఎంత వెతికినా ఆచూకీ లభించలేదన్నారు. కాగా ఈ నెల 24న సాయంత్రం 7 గంటలకు మండల కేంద్రంలో సాగర్ ఎడమ కాలువ కట్టపై ప్రణయ్‌కుమార్‌కు సంబంధించిన బైక్, సెల్‌ఫోన్, చెప్పులు ఉన్నట్లు సమాచారం తెలియడంతో కుటుంబ సభ్యులు అక్కడికి వెళ్లి వెతికినా ఆచూకీ మాత్రం లభించలేదన్నారు. భాషపంగు శ్రీనివాస్ ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు విలువైనది

*నడిగూడెం, జనవరి 25 ప్రభాతవార్త*



మండల కేంద్రమైన నడిగూడెం, చుట్టుపక్కల గ్రామాల్లో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని బుధవారం అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనదన్నారు. ప్రజాస్వామ్య విజయం ఓటు హక్కుపై ఆధారపడి ఉందన్నారు. బ్యాలెట్ ఎంతో శక్తివంతమైనదన్నారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కూడా జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి బాణాల కవిత నాగరాజు, సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్ యాదవ్, ఉపసర్పంచ్ నసీమా, తహసీల్దార్ నాగేశ్వరరావు, ఎంపిడివో యర్రయ్య, ఎంపీవో లింగారెడ్డి, ఎస్ఐ ఎం. ఏడుకొండలు, ప్రిన్సిపాల్ సోమయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు శ్రీధర్, నవీన్‌కుమార్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, బిఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు పథకం దేశానికి ఆదర్శం

*నడిగూడెం, జనవరి 25 ప్రభాతవార్త*



తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వెలుగు పథకం దేశానికి ఆదర్శమని ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు అన్నారు. స్థానికంగా బుధవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడారు. అధికారులు, ప్రజాప్రతినిధులంతా కార్యక్రమ విజయవంతానికి సహకరించాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పథకాన్ని ప్రవేశపెట్టినందున సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి బాణాల కవిత నాగరాజు, సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్‌యాదవ్, ఉపసర్పంచ్ నసీమా, తహసీల్దార్ నాగేశ్వరరావు, ఎంపీడీవో యర్రయ్య, లింగారెడ్డి, ఎస్ఐ ఎం. ఏడుకొండలు, చంద్రయ్య, బొల్లం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ధిక సహాయం అందజేత

*చిట్యాల, జనవరి 25 ప్రభాతవార్త*

పట్టణానికి చెందిన దేవిరెడ్డి యాదిరెడ్డి ఇటీవల మరణించగా అట్టి విషయం తెలుసుకున్న మున్సిపల్ ఛైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి యాదిరెడ్డి కటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5 వేలు ఆర్ధిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, సిలివేరు శేఖర్, దాసరి నర్సింహ, జగిని భిక్షంరెడ్డి, కోనేటి ఎల్లయ్య, తొర్పునూరు మల్లేష్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# కెఆర్ఆర్ జూనియర్ కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం

*కోదాడ టౌన్, జనవరి 25 ప్రభాతవార్త*

స్థానిక కెఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వేముల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రేపాల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థపై ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, కళాశాల విద్యార్థులు ప్రజలకు అవగాహణ కల్పించాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటర్‌గా నమోదు కావాలన్నారు. గ్రామాల్లో అందరూ ఓటు హక్కు పొందే విధంగా వాలంటీర్లు చూడాలన్నారు. రాజనీతిశాస్త్ర ఉపన్యాసకులు దేవమణి మాట్లాడుతూ సమాజంలోని ప్రజలను ఎటువంటి ఒత్తిడిలకు ప్రభావితం కాకుండా ఓటు వేసే విధంగా యువత చూడాలన్నారు. ఓటర్లకు వారి హక్కులు, భాద్యతలను తెలుసుకునేలా చైతన్యపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జి. శ్రీనివాస్, జ్యోష్న, బషీరున్నీసాబేగం, లక్ష్మీనారాయణ, రేపాకుల గురవయ్య, వరికల వాసు, గుండా యాదగిరి,




మారంరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రమేష్‌శర్మ, రత్నకుమారి, రమేష్, తిరుమల, గోపికృష్ణ, చంద్రశేఖర్, జ్యోతి, రమేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు పథకం దేశానికి ఆదర్శం

*కోదాడ రూరల్, జనవరి 25 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం దేశానికే ఆదర్శమని ఎంపిపి చింతా కవితారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని భీక్యాతండా గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న ప్రతి ఒక్కరికీ కంటి పరీక్షలు జరిగేలా అధికారులు, ప్రజాప్రతినిధులు భాద్యత తీసుకోవాలనా న్నరు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఎంతో ముందు చూపుతో పెట్టిన ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని అందరం కలిసి విజయవంతం చేయాలని, గ్రామాల్లో కంటి చూపు సమస్యతో భాదపడే వారి భాదలు తీర్చాలనా న్నరు. కంటి వెలుగు కార్యక్రమ



నిర్వహణకు కావాల్సిన వసతులు దగ్గరుండి కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బానోతు అంబేద్కర్, ఎంపీడీవో విజయశ్రీ, ఎంపీవో తుమ్మల నాగేశ్వరరావు, పిఎసిఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు, గ్రామశాఖ అధ్యక్షులు గుగులోతు చంద్యా రవి, పంచాయితీ కార్యదర్శి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ధిక అక్షరాస్యత అవగాహన సదస్సు

*అనంతగిరి, జనవరి 25 ప్రభాతవార్త*



మండల పరిధిలోని కొత్తగూడెంలో బుధవారం గ్రామపంచాయితీ కార్యాలయ ఆవరణలో ఎస్‌బిఐ వారి సౌజన్యంతో విడ్స్ నిర్వహణలో ఆర్ధిక అక్షరాస్యత అవగాహన సదస్సు నిర్వహించారు. ఆర్ధిక అక్షరాస్యత వలన కలిగే ప్రయోజనాలు, బ్యాంకులు అందిస్తున్న సేవల గురించి వివరించారు. పొదుపు సేవల ద్వారా ఎటువంటి పొందగలరో, వివిధ రకాల బ్యాంకు పథకాలు, జన్‌ధన్ యోజన, కెవైసీ, ఎటిఎం వినియోగం, ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజన, సుకన్య సమృద్ధి యోజన, రూపీ కార్డు వినియోగం, ఆన్‌లైన్ మోసాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శేషమ్మ, కార్యదర్శి వెంకటేశ్వర్లు, సిఎఫ్ఎల్ కోదాడ కౌన్సిలర్లు చింతకుంట్ల సతీష్, చిలుముల అశోక్, ఫీల్డ్ అసిస్టెంట్లు, విఓఏ, ఆశా వర్కర్లు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎంపీడీవోగా భాద్యతలు స్వీకరించిన విజయ


*అనంతగిరి, జనవరి 25 ప్రభాతవార్త*



అనంతగిరి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పి. విజయ బుధవారం కార్యాలయంలో ఉద్యోగ భాద్యతలు చేపట్టారు. అర్వపల్లి మండలం నుండి డిప్యుటేషన్‌పై వచ్చిన ఆమెకు ఇంచార్జి ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న జగదీష్‌కుమార్ భాద్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల సమ గ్ర అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. మండలాభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు.

## పిఎసిఎస్‌లకు దొడ్డు యూరియా సరఫరా చేయాలి

*మునగాల, జనవరి 25 ప్రభాతవార్త*



ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు మార్క్‌ఫెడ్ ద్వారా రైతాంగానికి దొడ్డు యూరియా సరఫరా చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో తెలంగాణ రైతు సంఘం గ్రామ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న సహకార సంఘాలకు దొడ్డు సరఫరా చేయకపోవడం మూలంగా రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ వ్యాపారస్తుల దగ్గర దొడ్డు యూరియా దొరుకుతుందని ప్రభుత్వ సహకార సంఘంల దగ్గర మాత్రం సన్న యూరియా ఇవ్వడం ఎంత వరకు సబబు అని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం తక్షణమే మార్క్‌ఫెడ్ దా ్వరా దొడ్డు యూరియా సరఫరా చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం నాయకులు పోటు పుల్లయ్య, రేఖ లింగయ్య, రావులపెంట వెంకన్న, నాగలింగం, సైదులు, దాసరి సైదులు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న కంటి వెలుగు పరీక్షలు

*అనంతగిరి, జనవరి 25 ప్రభాతవార్త*



తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రెండవ విడత కంటి వెలుగు పథకం కొనసాగుతుంది. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 122 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. 46 మందికి కళ్లద్దాలు అందజేసినట్లు డాక్టర్ రంజిత్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

## రైతుల ట్రాక్టర్ ర్యాలీని జయప్రదం చేయాలి

మునగాల, జనవరి 25 ప్రభాతవార్త



నేడు రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న ట్రాక్టర్ ర్యాలీని జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బుర్రి శ్రీరాములు రైతులకు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో రైతు సంఘం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కార్పోరేట్ శక్తులకు అప్పగించే పద్ధతుల్లో ఎరువులు, పురుగు మందులకు రాయితీలు తగ్గిస్తూ పండించిన పంటలకు మద్దతు ధర కల్పించకుండా పంటలకు ఎలాంటి ఆధారాలు లేకుండా రైతులను వ్యవసాయం నుండి దూరం చేసేందుకు రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందన్నారు. రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేస్తానన్న మోదీ ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు. రైతాంగం ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు చందా చంద్రయ్య, కార్యదర్శి దేశిరెడ్డి స్టాలిన్‌రెడ్డి, మండవ వెంకటాద్రి, ధర మ్రయ్య, జాన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పశు పోషణను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం

నడిగూడెం, జనవరి 25 ప్రభాతవార్త



మండలంలోని తెల్లబెల్లి గ్రామంలో నిర్వహించిన పశువుల గర్భకోశ వ్యాధుల నివారణ శిబిరాన్ని బుధవారం ఎంపిపి యాతాకుల జ్యోతి మధు బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం పశు పోషణను ప్రోత్సహిస్తుందన్నారు. పశు సంపదను ప్రోత్సహిస్తే ఎంతో మందికి ఉపాధి కలుగుతుందన్నారు. ప్రభుత్వం గొల్ల, కురుమలకు గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టి విజయం సాధించిందనా న్నరు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేవబత్తిని వెంకటనర్సయ్య, పశు వైద్యాధికారులు రవి కుమార్, అఖిల, భాస్కర్‌రావు, హారిక, నాయకులు నలమాద నారాయణ రావు, కొల్లు వీరయ్య, పశు వైద్య సిబ్బంది నర్సింహరావు, రామకృష్ణ, కరుణాకర్‌రెడ్డి, రాహుల్, వెంకటరమణ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన

నడిగూడెం, జనవరి 25 ప్రభాతవార్త



మండలంలోని చెన్నకేశవాపురం గ్రామంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై బుధవారం అవగాహన కల్పించారు. ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజన, ప్రధాన మంత్రి సురక్షా భీమా యోజన, సుకన్య సమృద్ధి యోజన తదితర పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు ఏ విధంగా ధరఖాస్తులు చేసుకోవాలో అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్ గోపి తెలియజేశారు. పథకాలను ఉపయోగించుకుని ఆర్థికంగా బలపడాలన్నారు. సైబర్ నేరాలపై అవగాహన పెంపొందించారు. నివారణ చర్యలను సూచించారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి ప్రధాన కార్యదర్శి మేకల నాగరాజు, నాయకులు పిచ్చయ్య, వీరయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుదం

కోదాడ రూరల్, జనవరి 25 ప్రభాతవార్త



దేశ భవిష్యత్ యువత చేతుల్లోనే ఉందని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటు హక్కును నమోదు చేసుకుని వినియోగించుకోవాలని ఆర్డీవో కిషోర్ కుమార్ అన్నారు. బుధవారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించి మాట్లాడారు. ఓటు హక్కు భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిన హక్కు అని ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిదన్నారు. విద్యార్థులు ఓటు విలువను తెలుసుకోవాలన్నారు. ఎటువంటి ప్రలోభాలకు గురి లోను కాకుండా స్వేచ్ఛగా ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించి నూతన ఓటర్లకు ఓటర్ గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసశర్మ, మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్‌రెడ్డి, ఎంపీడీవో విజయశ్రీ, ఎంఈవో సలీం షరీఫ్, డిటి సంధ్యా రాణి, ఆర్ఐ విజయేందర్‌రెడ్డి, వెంకటనగేష్, పుష్పలత, బిఎల్‌వోలు, అంగన్‌వాడీ టీచర్లు, అన్ని శాఖల అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు, పండ్లు పంపిణీ

కోదాడ టౌన్, జనవరి 25 ప్రభాతవార్త




కోదాడ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వసంత పంచమి సందర్భంగా వాసవి క్లబ్ ఉపాధ్యక్షులు పత్తి నరేందర్ సౌజన్యంతో నయానగర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని 100 మంది విద్యార్థులకు, అంగన్‌వాడీ స్కూల్ చిన్నారులకు పుస్తకాలు, పెన్నులు, పండ్లు, వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో సలీం షరీఫ్ మాట్లాడుతూ వాసవి క్లబ్ సేవలు అభినందనీయమన్నారు. మండల విద్యాశాఖ నుండి ఎటువంటి సహాయ సహకారాలు అవసరమైన అందించడానికి సిద్దంగా ఉన్నామని తెలిపారు. వాసవి క్లబ్ అధ్యక్షులు సతీష్‌బాబు మాట్లాడుతూ సరస్వతిదేవి అమ్మవారు విజ్ఞానానికి, తెలివి, చదువు, కళలకు దేవతని అన్నారు. సరస్వతీదేవి పుట్టినరోజు సందర్భంగా విదా ్యర్థులకు సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేకు శ్రీనివాసరావు, వెంపటి ప్రసాద్, చల్లా విజయశేఖర్, జగిని ప్రసాద్, పైడిమర్రి సతీష్, లక్ష్మీనర్సయ్య, బండారు శ్రీనివాసరావు, గుడుగుంట్ల సాయి, రంగా కోటేశ్వరరావు, దేవరశెట్టి శంకర్‌రావు, హరిప్రసాద్, పద్మావతి, స్వరూపారాణి, అంగన్‌వాడీ టీచర్ సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

కోదాడ రూరల్, జనవరి 25 ప్రభాతవార్త




సైబర్ నేరాలపై విద్యార్థులు, యువత అప్రమత్తంగా ఉండాలని ట్రాఫిక్ ఎస్ఐ సురభి రాంబాబుగౌడ్ అన్నారు. బుధవారం స్థానిక త్రివేణి డిగ్రీ కళాశాలలో జరిగిన సైబర్ నేరాలు, నియంత్రణ చర్యపై జరిగిన సెమినార్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి ప్రజలు ఆర్థికంగా దెబ్బతింటున్నారని, కంప్యూటర్, సెల్‌ఫోన్, ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ ఉపయోగించడంలో ప్రజలు చాలా జాగ్రత్తలు పాటిం చాలని, వాటికి సంబంధించిన పాస్‌వర్డ్‌లను ఇతరులకు చెప్ప కూడదన్నారు. ఆన్‌లైన్ షాపింగ్ చేసేటప్పుడు మహిళలు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రజలే టార్గెట్‌గా సైబర్ నేరగాళ్లు ముఠాగా ఏర్పడి మోసాలకు పాల్పడుతున్నారన్నారు. సైబర్ నేరానికి గురైన 24 గంటల్లోగా పోలీసులకు ఫిర్యాధు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ వెంకటేశ్వర్లు, కళాశాల ప్రిన్సిపాల్ సిరికొండ శ్రీనివాస్, కాశయ్య, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం

నడిగూడెం, జనవరి 25 ప్రభాతవార్త



వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న మౌళిక సమస్యలు ప్రజా పోరాటాలతోనే పరిష్కారమవుతాయని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముల్కలపల్లి రాములు అన్నారు. మండలంలోని తెల్లబెల్లి గ్రామంలో బుధవారం వ్యవసాయ కార్మిక సంఘ సభ్యత్వ నమోదును ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. పాలకవర్గాలు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో విఫలమయ్యారన్నారు. వ్యవసాయ కార్మికులు పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని మోదీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. పాలకులు అనుసరిస్తున్న విధానాల ఫలితంగా వ్యవసాయ కారి ్మకుల జీవన పరిస్థితి దుర్భరంగా తయారైందన్నారు. రాజకీయాలకతీతంగా దళిత బంధు పథకాన్ని అమలు చేయాలన్నారు. సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు సోమపంగు జానయ్య, వీరబోయిన సైదులు, రామకృష్ణారెడ్డి, సయ్యద్ హుస్సేన్, వెంకన్న, సురేష్, చిట్టెమ్మ, ప్రమీల, యాదగిరి, రాణి తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ భవనానికి భూమిని విరాళంగా ఇచ్చిన నెల్లికంటి సత్యం

మునుగోడు జనవరి 25 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఎలగలగూడెం నూతన గ్రామపంచాయితీ భవన నిర్మాణం కోసం సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం తన స్వంత రెండు కుంటల భూమిని విరాళంగా అందజేశారు. బుధవారం గ్రామపంచాయితీ ఆవరణలో పంచాయితీ కార్యదర్శి, పాలకవర్గం, గ్రామ ప్రజల సమక్షంలో భూమి పత్రాలను కార్యదర్శికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నెల్లికంటి సత్యం మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా గ్రామాభివృద్ధి కోసం ప్రజలు, యువకులు కలిసికట్టుగా ముందుకు రావాలని కోరారు. గ్రామంలో ఉన్న అనేక సమస్యల పరిష్కారం కోసం ప్రభుత ్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సురిగి చలపతి, మాజీ ఉపసర్పంచ్ ఎం. శ్రీనివాస్‌రెడ్డి, తీర్పరి వెంకటేశ్వర్లు, ఈదులకంటి కైలాస్, తీర్పరి కృష్ణయ్య, వార్డు సభ్యులు కట్కూరి లింగస్వామి, సురిగి లింగస్వామి, ఈదులకంటి మంజుల, సరిత, కొమరమ్మ, ఇందిరా, రవి, వెంకన్న, రామచంద్రం, లింగయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# పేద వర్గాల అభివృద్ధికి పాటుపడుతున్న టిడిపి

**మునుగోడు, జనవరి 25 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో పేద వర్గాల అభివృద్ధికి పాటుపడుతున్న టిడిపిని ప్రజలు ఆశీర వ్వదించాలని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి అయిలయ్య యాదవ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఊకొండి గ్రామంలో టిడిపి జెండా ఎగురవేసి ఆయన మాట్లాడుతూ వెనుకబడిన తెలంగాణ ప్రాంతంలో ప్రతి ఒక్క పేదవానికి కనీస అవసరాలు కల్పించి పేదల గుండెల్లో గూడు కట్టుకున్న ఎన్‌టి రామారావును, తెలుగుదేశం పార్టీని ప్రజలు మర్చిపోలేదన్నారు. టిడిపి హయాంలోనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి బాటలు వేశారని పేర్కొన్నారు. ఇళ్లు లేని పేదవాళ్లకు డబుల్ బెడ్‌రూమ్ ఇస్తామన్న ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన హామీని విస్మరించాడన్నారు. చివరకు గృహ నిర్మాణ శాఖను రద్దు చేసి ఆర్‌అండ్‌బిలో కలిపారని విమర్శించారు. దీంతో పేద వర్గాల ఇళ్ల నిర్మాణంపై ప్రభుత్వ చిత్తశుద్ధి ఏ మాత్రం ఉన్నదో అర్థమవుతుందన్నారు. ఏకకాలంలో రైతులకు లక్ష రూపాయలు రుణమాఫీ చేయాలన్నారు. ప్రజలకు టిడిపి ఇచ్చిన హామీల అమలు కోసం టిడిపి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి



పార్లమెంట్ అధికార ప్రతినిధి మక్కెన అప్పారావు, మండల పార్టీ కన్వీనర్ రావెల ఆందోని, నాయకులు బొడ్డుపల్లి సత్తయ్య, మోగుదాల లక్ష్మీనారాయణ, ఇటికలపాటి ఆరోగ్యం, బొడ్డుపల్లి శ్రీశైలం, పందుల రాములు, కోన జగన్నాథం, ఏర్పుల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**కోదాడ రూరల్, జనవరి 25 ప్రభాతవార్త**

మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరంగాపురం బైపాస్ వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామానికి చెందిన యరమాల ఉపేందర్ ట్రాక్టర్‌ను నడుపుకుంటూ కోదాడ వైపు నుండి బైపాస్ మీదుగా నల్లబండగూడెంకు వెళ్తుండగా శ్రీరంగాపురం బైపాస్ రోడ్డు వద్ద హైద్రాబాద్ వైపు నుండి విజయవాడ వైపుకు వెళ్తున్న ట్రాక్టర్‌ను వెనుక నుండి ఢీకొట్టడంతో ట్రాక్టర్ బోల్తా పడి ఉపేందర్ తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించి మెరుగైన చికిత్స నిమిత్తం ఖమ్మం తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు పట్టణ సిఐ శివశంకర్ తెలిపారు. మృతుడి భార్య కోటమ్మ ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# నేషనల్ లెవల్ మానిటరింగ్ టీమ్ పరిశీలన

**మర్రిగూడ, జనవరి 25 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన మర్రిగూడ గ్రామపంచాయితీని బుధవారం నేషనల్ లెవల్ మానిటరింగ్ టీమ్ సందర్శించింది. ఈ సందర్భంగా మానిటరింగ్ టీమ్ లీడర్ సురంజన్‌రెడ్డి, సభ్యులు శాంతికుమార్‌లు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చెరువు పూడికతీత, ఇంకుడు గుంత, పశువుల పాక, పండ్ల తోటల పెంపకం, నర్సరీ, నర్సరీ పనులను పరిశీలించి వాటి రికార్డులు పరిశీలించారు. రైతులతో మాట్లాడి పనుల అమలుపై వివరాలు సేకరించి పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో మహిళా సంఘ సభ్యులతో సమావేశమై పొదుపులు, అప్పులు, జీవనోపాధుల గురించి అడిగి తెలుసుకున్నారు. సంఘంలో స్వయం ఉపాధి కొరకు లోను తీసుకునే 20 కుటుంబాలు స్వయం ఉపాధి పొ ందడాన్ని చూసి వారిని అభినందించారు. అనంతరం ఆసరా పెన్షన్ పొందుతున్న వారి నుండి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా



రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వరరావు, ఎపిడి రవీందర్, ఎంపీవో ఝాన్సీ, డిపిఎం అరుణ్‌కుమార్, మోహన్‌రెడ్డి, దయాకర్, వెంకటేశం, ఎపిఎం హరి, ఈసీ వివేక్, యూసుఫ్, సత్యనారాయణ, శారద, శాంతి, పద్మ, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# క్యాలెండర్ ఆవిష్కరణ

**చిట్యాల, జనవరి 25 ప్రభాతవార్త**



టిపిఇటిఎఫ్ రాష్ట్ర గౌరవ సలహాదారుడు ఖమ్మంపాటి నర్సింహారావు ఆధ్వర్యంలో వివిధ మండలాల్లో క్యాలెండర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బరాల స్వామి, చిటా ్యల మండల అధ్యక్షులు దేశపాక యాదగిరి, ప్రధాన కార్యదర్శి ఉయ్యాల శివ, నార్కెట్‌పల్లి మండల అధ్యక్షుడు మర్రి యాదగిరి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల, నార్కెట్‌పల్లి, కట్టంగూరు, నకిరేకల్, చండూరు, మునుగోడు, చౌటుప్పల్ వివిధ మండలాల కార్యవర్గాలు క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆడపిల్లలను అన్ని రంగాల్లో ఎదగనిద్దాం

**చిట్యాల, జనవరి 25 ప్రభాతవార్త**




ఆడపిల్లలను అన్ని రంగాల్లో ఎదగనివ్వాలని తహసీల్దార్ శ్రీనివాస్ అన్నారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రాగ్యానాయక్, ప్రధానో పాధ్యాయురాలు మాధవి, అంగన్‌వాడీ టీచర్లు దాడి అరుణ, అపర్ణ, బుజ్జమ్మ, జ్యోతి, శోభారాణి, కృష్ణవేణి, పుష్పావతి, వరమ్మ, విఆర్‌ఎ రమేష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు విలువైనది

**మర్రిగూడ, జనవరి 25 ప్రభాతవార్త**



మండల కేంద్రమైన మర్రిగూడ, చుట్టుపక్కల గ్రామాల్లో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని బుధవారం అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనదన్నారు. ప్రజాస్వామ్య విజయం ఓటు హక్కుపై ఆధారపడి ఉందన్నారు. బ్యాలెట్ ఎంతో శక్తివంతమైనదన్నారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిటి తారకరామన్, ఆర్‌ఐ బషీరుద్దీన్, శ్రీనివాస్‌నాయ్, మధు, పాండు, పెద్దులు, పగడాల లింగయ్య, మహేష్, తమ్మడపల్లి సర్పంచ్ కొట్టం మాధవి రమేష్ యాదవ్, కార్యదర్శి శిరీష, సాలమ్మ, సిలివేరు వంశీ, నర్సింహ, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యువత ఓటు హక్కును వినియోగించుకోవాలి

**చిట్యాల, జనవరి 25 ప్రభాతవార్త**



జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో బిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ జడ్పీటీసి, మున్సిపల్ కౌన్సిలర్ శేపూరి రవీందర్ యువతను ఉద్దేశించి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని, ఓటు ద్వారానే ఏదైనా ఈ ప్రజాస్వామ్యంలో సాధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు పల్లపు బుద్ధుడు, మున్సిపల్ అధ్యక్షుడు కూరేళ్ల శ్రీను, మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్, ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు మాస శ్రీనివాస్, గంజి తులసీదాస్, రూపం నర్సింహ, రాములు, లింగయ్య, శ్రీశైలం, రాము, అశోక్, పవన్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

**డిండి, జనవరి 25 ప్రభాతవార్త**

జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా స్థానిక డిండి మండల కేంద్రములో గల ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాల లో యన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి ఓటు హక్కు యొక్క ప్రాధాన్యతను వివరించారు. పద్దెనిమిది సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని,కుల,మత ప్రాంతీయ భావాలకు అతీతంగా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా మన ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని తెలిపారు. తదనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.కరుణాకర్‌రెడ్డి, యన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ అధికారి యం.నాగరాజు , అధ్యాపకులు అంజయ్య రఘునందన్, జయంతి సత్యనారాయణ, జ్యోతీ ,సునీత, విజయ జిలానీ, పల్లవి ,వినుత,రవి, చెన్నయ్య, ఆంజనేయులు, సోమయ్య, మల్లయ్య ,విజయ్ తదితరులు పాల్గొన్నారు.




# ఆరోగ్యకేంద్రంను పరిశుభ్రంగా ఉంచాలి

## - డిఎంహెచ్‌వో కోటాచలం

**మేళ్ళచెరువు జనవరి 25 ప్రభాతవార్త**

స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేం ద్రం గదులను, ఆవరణను బుధవారం డిఎంహెచ్‌వో కోటాచలం పరిశీలించారు. ఆరోగ్యకేంద్రంలోని గదులు, ఆవరణ ప్రాంగణమంతా పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. పరిశుభ్రతకుఅధిక ప్రా ధాన్యత ఇవ్వాలన్నారు. కంటి వెలుగు పథకాన్ని అన్ని గ్రామాలలో ప్రజలకు సక్రమంగా అందించాలని, మండల ప్రజలకు వైద్య సిబ్బంది శ్రద్ధగా కంటి వెలుగు సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



# బీసీలను మోసం చేస్తున్న ప్రభుత్వాలు

**దేవరకొండ, జనవరి 25, ప్రభాతవార్త:**



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలను తరతరాలుగా రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా వెనకబాటుకు గురి చేస్తున్నారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బుధవారం దేవరకొండ పట్టణంలోని బీసీ సంక్షేమ సంఘం సమావేశంలో పాల్గొని మాట్లాడారు. దేశ జనాబాలో దాదాపు 56 శాతం ఉన్న బీసీలను రాజకీయ పార్టీలు కేవలం ఓటర్లుగానే చూడడం తగదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో కూడా బీసీలకు న్యాయం జరగడం లేదన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలు అనేక రకాలుగా అణచివేతకు గరి అవ్వడానికి ప్రధాన కారణం విద్య లేకపోవడమేనని, అందుగాని ప్రభుత్వాలు విద్యను అందించడంలో విఫలం చెందాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. జరుగుతున్న అన్యాయాన్ని ఎస్సీ, ఎస్టీ బీసీలు పసిగట్టాలని ఆయన కోరారు. తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలను గుర్తించి వివిధ రంగాలలో స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. చొల్లేటి బాస్కరచారి, వెంకటేశ్‌యాదవ్, నరసింహా, నేతల వెంకటేశ్‌యాదవ్, నాగయ్య, సురేష్, రాములుగౌడ్, అంజయ్య గౌడ్, శ్రీను తదితరులు ఉన్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

**దేవరకొండ, జనవరి 25, ప్రభాతవార్త:**




విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు సురేష్ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలో ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ముందు దర్నా చేపట్టారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సమస్యలు గాలికి వదిలి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు. పెండింగ్‌లో ఉన్న 5వేల కోట్ల స్కాలర్షిప్‌లు, పీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించకపోతే రాష్ట్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు. డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రామావత్ లక్ష్మణ్, బుడిగ వెంకటేశ్, రాహుల్ శ్రవణ్, చందు, రవి, గోపి, శ్రావణి, వెన్నెల, యశోద, మయూరి, రమేష్, రేణుక, రాము, సాయికుమార్, అజయ్, జగదీష్, శివ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి


**దేవరకొండ, జనవరి 25,**



ప్రభాతవార్త: గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. బుధవారం మన ఊరు మన ప్రభుత్వం మన పతకాలు కార్యక్రమంలో భాగంగా దేవరకొండ మండలంలో బధ్యనాయక్ తండాలో రూ.25 లక్ష్యల వ్యయంతో సీసీ రోడ్డు పనులు, రూ. 20 లక్షల వ్యయంతో గ్రామపంచాయితీ భవనానికి శంకుస్థాపన చేశారు. కొండ భీమనపల్లి గ్రామంలో రూ. 25 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులకు, రూ. 14.50 లక్షల వ్యయంతో ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి మాట్లాడారు. గ్రామాలలో మౌలిక వసతులు కల్పించేందుకు సీఎం కేసీఆర్ అధిక ప్రాదాన్యం ఇస్తున్నారన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా గ్రామాలలో ఎమ్మెల్యేకు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్లగాసు జాన్‌యాదవ్, జడ్పిటీసీ మారుపాకుల అరుణ సురేష్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, రైతుబంధు అధ్యక్షులు శిరందాస్ కృష్ణయ్య, మండల అద్యక్షులు టీవీయన్‌రెడ్డి, ఎంపీడీవో అర్కో శర్మ, స్థానిక సర్పంచులు మునుకుంట్ల విద్యావతి వెంకట్‌రెడ్డి, ఆంబోతు సీత్య శ్రీనునాయక్, ఎంపీటీసీ గామ్లిబాయి బద్యానాయక్, సర్పంచ్ల పోరం అధ్యక్షులు శ్రీను నాయక్, మునికుంట్ల వెంకటరెడ్డి, నేనావత్ వశ్యనాయక్, కడారి తిరుపతయ్య, నేనావత్ కళ్యాణ్‌నాయక్, ఎర్ర విజయ్, బొడ్డుపల్లి కృష్ణ, పంచాయతీరాజ్ ఏఈ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజేపీ బలోపేతానికి కృషి చేయాలి

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



బిజెపి పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని బిజెపి స్టేషన్ గన్‌పూర్ పాలక్ వట్టిపల్లి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం కేంద్రంలోని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్, అధ్యక్షతన కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమైందని అన్నారు. నియోజకవర్గంలోని గంధ మల్ల ప్రాజెక్టును మరిచారని అన్నారు. టిఆర్ఎస్ అవినీతి పాలన అంతం కావాలని కోరారు. నరేంద్ర మోడీ పాలన దేశంలోనే ఆదర్శవంతంగా ఉందని అన్నారు. కేంద్రం రాష్ట్రానికి అనేక రకాల స్కీములు ఇస్తుందని అన్నారు. భూముల్లో, బొగ్గులో, ఇసుకలో, పథకాలలో కేసీఆర్ అవినీతి పాలన సాగిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి మాటల మనిషి కానీ చేతల మనిషి కాదని అన్నారు. రాక్షస పాలన సాగిస్తున్నారని, రైతుబంధు కాకుండా రైతు బతికే పంటలను చూపిస్తే రైతుబంధుపై ఆధారపడకుండా బతుకుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దొనికెన రాజుగౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల సైదులు, మండల ప్రధాన కార్యదర్శులు మేకల శ్రీనివాస్, పెండెం నరసింహులు, గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మాడోత్ రమేష్ నాయక్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శిబొల్లు నరసింహాయాదవ్, కర్రెరాజు కుమార్‌గౌడ్, గొర్ల రామచంద్రం, షేక్ చాంద్ పాషా, గూగుల్ నరసింహనాయక్, మేకల పాండు, పిడుగుల లక్ష్మయ్య, నాగరాజు, భాస్కర్, రాము, కందుకూరి వేణు, బాలేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డిలు అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో 10 లక్షల వ్యయంతో సిడిపి ఎమ్మెల్సీ నిధులతో నిర్మించిన బీసీ కమ్యూనిటీ భవనమును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాల అబివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. కరెంటు కష్టాలు లేని తెలంగాణ తెచ్చుకున్నట్లు, మత్స్యకారులు చేపలు అమ్మడానికి స్టాల్ మంజూరు చేస్తామని అన్నారు. కరోనా కష్టకాలంలో కూడా ప్రజలకు సంక్షేమ పథకాలను ఆపకుండా అన్ని పథకాలను అందించిన ఏకైక ప్రభుత్వము టిఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు. తెలంగాణ లక్ష్యంగా కేసీఆర్ కృషి చేస్తున్నారని అన్నారు. దేశంలో ఎక్కడలేని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలోనే ఉన్నాయని అన్నారు. గ్రామంలో సిసి రోడ్ల కొరకు రూ.20లక్షల నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్, జెడ్పి వైస్ చైర్మన్ బిక్కునాయక్, వైస్ ఎంపీపీ మహాదేవుని శ్రీనివాస్, సర్పంచ్ యాట పోచమని పెంటయ్య, పిఏసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, సర్పంచులు కల్లూరి ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఎంపీడీవో మానే ఉమాదేవి, ఉపసర్పంచ్ సీతరాజు, సుంకరి శట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**అడవిదేవులపల్లి,25,జనవరి, ప్రభాతవార్త:**



క్రీడలు మానసిక ఉల్లాసానిన కలిగిస్తాయని, శారీరకధారుధ్యాన్ని పెంపొందిస్తాయిన మిర్యాలగూడ శాసన సభ్యులు నల్లమోతు బాస్కర్ రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో అడవిదేవులపల్లి బిఆర్ఎస్ పార్టీ యూత్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై టోర్నమెంటును ప్రారంభించి మాట్లాడుతూ నేటితరం యువత టెక్నాలజీ వైపు దూసుకెళుతున్న ఈ తరుణంలో క్రీడలపై ఆసక్తి పెంపొందించేలా క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కూరాకుల మంగమ్మ,సర్పంచుల ఫోరం అధ్యక్షులు కొత్త మర్రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల చిన రామయ్య, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను, జీలకరకుంట తండా గ్రామ సర్పంచ్ కుర్ర పకీర, బండి వెంకటేశ్వర్లు,ఆయా గ్రామాల సర్పంచులు , ఎంపిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధినిచూసి బిఆర్ఎస్‌లో చేరికలు

**అడవిదేవులపల్లి,25,జనవరి, ప్రభాతవార్త:**

ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసే బిఆర్ఎస్



పార్టీలో చేరుతున్నారని మిర్యాలగూడ ఎమ్మెల్యే బాస్కర్‌రావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఉల్సాయిపాలెం గ్రామంనుంచి కాంగ్రెస్ పార్టీకి చెందిన వార్డు మెంబర్‌తో సహా 100మంది కార్యకర్తలు ఎంపిపి ధనావత్ బాలాజి నాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బాస్కర్‌రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరగా, ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# ఆధ్యాత్మిక చింతనకు నెలవుగా మారిన శ్రీ రామకృష్ణసాయి మందిరం





## కోరికలు తీర్చే ఆలయంగా ప్రసిద్ధికెక్కిన గీత మందిరం నేడు ఘనంగా 18వ, ఆలయ వార్షికోత్సవ వేడుకలు

**రాజాపేట, జనవరి 25, ప్రభాతవార్త:** యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణసాయి మందిరం నిత్యం ఆధ్యాత్మిక చింతనకు నెలవుగా మారి రోజు రోజుకు ఆలయానికి విచ్చేసే భక్తుల సంఖ్య పెరిగిపోతుంది. ప్రతి మాసంలో ఏదో ఒక విశేష కార్యక్రమాలను తప్పకుండా నిర్వహిస్తూ కోరిన కోరికలు తీర్చే ఆలయంగా భక్తులకు నమ్మకాన్ని కలిగించింది. దాతల సహకారం, భక్తుల ప్రోత్సాహంతో ఆలయం అభివృద్ధి చెందడమే కాకుండా భక్తులను ఆకర్షించడం దాతలను రప్పించడం జరుగుతుంది. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద శర్మ నిత్యం పూజలు చేస్తూ భక్తుల దాతల అష్టోత్తర నామాలతో పూజలు చేయడం ఈ ఆలయ మరొక ప్రత్యేకత ఏ ఆలయంలో లేని దేవతామూర్తులు శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఉండడం భక్తులతో మరింత ఆకర్షణ కలిగిస్తుంది. భజనలకు ప్రత్యేక గుర్తింపుతో పాటు గీతా జయంతి ఉత్సవాలను ఐదు దశాబ్దాల క్రితమే 18 సంవత్సరాల పాటు నిర్వహ్నుంగా, ఘనంగా, అత్యంత భక్తిశ్రద్దలతో, సాంప్రదాయ బద్ధంగా ఈ ఆలయం వద్ద నిర్వహించిన చరిత్ర ఉండగా రెండు రాష్ట్రాలలో ఇప్పటికే జ్ఞాపకంగా మిగిలిపోయింది. ఆలయ పున్నర్ నిర్మాణం 11వ తేదీ ఫిబ్రవరి 2005 సంవత్సరంలో జరిగింది. శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి విశ్వయోగిగా చేతుల మీదుగా ఈ ఆలయం ప్రారంభించ బడింది. ఇప్పటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ సభాపతి కె.ఆర్ సురేష్‌రెడ్డి ఆలయ ప్రారంభోత్సవం సందర్భంగా హాజరయ్యారు. 2001 సంవత్సరంలోనే ఈ ఆలయం రిజిస్ట్రేషన్ చేయబడింది. ట్రస్టు సహకారంతో ఆలయాన్ని అద్భుతంగా పునర్నిర్మాణం నిర్మాణం చేశారు. ఆలయంలో ఎక్కడా లేనివిధంగా దేవత మూర్తులు కొలువై ఉన్నారు. గణపతి, శ్రీకృష్ణుడు, అర్జునుడు, శ్రీ సీతారామ లక్ష్మణ, ఆంజనేయస్వామివారు, సాయిబాబా, నవ గ్రహాలు, శ్రీ వెంకటేశ్వరస్వామి, వారు ఇలా అనేక మంది దేవతామూర్తులు ఈ ఆలయంలో పూజలు అందుకుంటున్నారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకటరామకృష్ణ ప్రసాద శర్మ ఆలయంలో నిత్యం దూప, దీప, నైవేద్యాలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఏటా అనేక ప్రత్యేక కార్యక్రమాలను కొనసాగిస్తూ ఆధ్యాత్మికత పెంపొందిస్తూ ప్రజల క్షేమం ప్రాంత సుభిక్షం కోసం నిత్యం పూజలు జరుగుతున్నాయి. ఆలయ ప్రత్యేకతను మహిమను తెలుసుకున్న భక్తులు ఏడాదిలో ఒకసారి తప్పకుండా ఆలయాన్ని దర్శించుకుని బాధ్యతగా అనేకమంది పూజలు చేస్తున్నారు. ప్రతి ఏడాది ఆలయంలో ఉగాది, పంచాగ ఆవిష్కరణ, శ్రీరామనవమి, హనుమాన్ జయంతి, గురుపౌర్ణమి, శ్రీకృష్ణజన్మాష్టమి, గణపతి నవరాత్రులు, విజయదశమి, కార్తీక దీపోత్సవము, గీతా జయంతి, ముక్కోటి ఏకాదశి, ఉత్తర ద్వార దర్శనం, వసంత పంచమి, ఆలయ వార్షికోత్సవం, మహాశివరాత్రి, ప్రదోషకాల అభిషేకం, వాసవికన్యకాపరమేశ్వరి జయంతి, వాసవి అమ్మవారి ఆత్మార్పణ, అమావాస్య అన్నదానం, ఏకాదశి నగర సంకీర్తన, సోమవారం నామ సంకీర్తనలతో పాటు పలు ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలను కొన సాగిస్తున్నారు. నీటితో పాటు మహాలింగార్చన అయ్యప్పస్వామి పడిపూజ, లక్ష పుష్పార్చన, కుంకుమార్చనలు ఆలయంలో జరుగుతున్న విశేష కార్యక్రమాల పట్ల రెండు రాష్ట్రాలలోని అనేకమంది అభినందనలు తెలుపుతూ ఉత్సాహాన్ని అందిస్తున్నారు. గురువారం జనవరి 26వ తేదీ వసంత పంచమి రోజున జరిగే 18వ ఆలయ వార్షికోత్సవాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయంగా నిర్వహించనున్నారు. ఉదయం గణపతి పూజ, దేవతా ఆహ్వానం, కలశ స్థాపన, దేవతామూర్తులకు అభిషేకాలు, హోమం శ్రీస్వామి వారి కళ్యాణం, నగర సంకీర్తన, తీర్థ ప్రసాద వితరణ, వేద ఆశీర్వచనాలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఆలయం మరింత అభివృద్ధితో పాటు మరిన్ని విశేష కార్యక్రమాలను దాతల సహకారంతో ముందు కొనసాగించ నున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# సంపూర్ణ అంధత్వ రహిత తెలంగాణనే ప్రభుత్వ లక్ష్యం

**మునగాల, జనవరి 25 ప్రభాతవార్త:** సంపూర్ణ అంధత్వ రహిత తెలంగాణగా ఉండడమే ముఖ్యమంత్రి కెసిఆర్ లక్ష్యమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని రేపాల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమంలో భాగంగా కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఇంటి వద్దకే మన ఆరోగ్యం అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం 100 రోజుల పాటు కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా పరీక్షలు నిర్వహించి కళ్లద్దాలు అవసరం ఉన్న వారికి కళ్లద్దాలు అదే విధంగా ఏమైనా ఇబ్బంది ఉంటే కళ్లకు ఆపరేషన్ చేయించి ఆపరేషన్‌కు అయ్యే ఖర్చులు మొత్తం ప్రభుత్వం భరిస్తుందన్నారు. ఇంతటి చక్కటి కార్యక్రమాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. దేశంలో ఇటువంటి కార్యక్రమం ఎక్కడా లేదని, రానున్న రోజుల్లో ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే ఆలోచనలో



ఉన్నాయన్నారు. రోజుకు ఒక్కో క్యాంపులో 150 నుండి 200 మందికి పరీక్షలు నిర్వహిస్తా రన్నారు. ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యలకా బిందు నరేందర్‌రెడ్డి, కందిబండ సత్య నారాయణ, తొగరు రమేష్, సర్పంచ్ రమణ వీరారెడ్డి, యుగంధర్‌రెడ్డి, యలకా వెంకటరెడ్డి, బత్తుల శ్రీనివాస్, రంగా, ఆదిరెడ్డి, సత్యనారాయణ, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణానికి సమస్యలు పరిష్కారం చేయాలి

**మోతె, జనవరి 25, ప్రభాతవార్త:** భవన నిర్మాణ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీఐటీయు మండల అధ్యక్షులు ఒగ్గు సైదులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మికుల క్యాలెండర్ ఆవిష్కరించి మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న లేబర్ కార్డులు వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వం ప్రకటించిన మోటార్ సైకిల్ వాహనాలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కంకణాల అంజయ్య, కట్ల రమేస్, షేక్ అల్లిసాబ్, గట్టు శ్రీను, జయసుధ, రంగయ్య, కె. శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# కంటి వెలుగు పథకం దేశానికే ఆదర్శంగా నిలుస్తుంది

### - ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

**హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 25 ప్రభాతవార్త**



తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండవ దఫా కంటి వెలుగు కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలో 5వ వార్డులోని వర్తక సంఘ భవనంలో నిర్వహిస్తున్న రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న ప్రతి ఒక్కరికి కంటి పరీక్ష జరిగేలా అధికారులు బాధ్యత తీసుకోవాలని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఎంతో ముందు చూపుతో పెట్టిన ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని అందరం కలిసి విజయవంతం చేయాలన్నారు. కంటి వెలుగు ద్వారా ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి శస్త్రచికిత్సలు, మందులను, కళ్లజోళ్లను ఉచితంగా ఆపరేషన్ కూడా చేస్తారని ఆయన తెలిపారు. ప్రతిఒక్కరికి పరీక్ష జరిగేలా అధికారులు బాధ్యత తీసుకోవాలన్నారు. కంటి వెలుగు క్యాంప్ జరిగే రోజు వార్డు సిబ్బంది అంతా అక్కడే ఉండి ఏర్పాట్లు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంఛార్జ్ డాక్టర్ కళ్యాణ్‌చక్రవర్తి, క్యాంప్ సూపర్‌వైజర్ ఇందిరాల రామకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, 5వవార్డు కౌన్సిలర్ దొంగరి మంగమ్మవీరారెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, నారబోయిన నర్సింహ, శీలం సైదులు, ములకలపల్లి రాంబాబు, పిట్టలనాగమణ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించాలి

**కట్టంగూర్, జనవరి 25 ప్రభాతవార్త**



ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎంఎస్‌పి జిల్లా ఇన్‌చార్జి అడెపు నాగార్జునమాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కోకన్వీనర్ ఇరిగి శ్రీశైలం మాదిగలు డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం వారు కట్టంగూర్‌లో ఎంఎస్‌పి, ఎమ్మార్పీఎస్ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రిజర్వేషన్ల వర్గీకరణకు పార్లమెంట్ ద్వారా చట్టబద్ధత కల్పించే విషయంలో బిజెపి కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఎంఎస్‌పి, ఎమ్మార్పీఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో ఫిబ్రవరి 12న హైదరాబాద్ టు విజయవాడ నేషనల్ హైవే ఔ65రోడ్డును దిబ్బంధం చేయడానికి మాదిగలు మాదిగ ఉప కులాల ప్రజలు సిద్ధం కావాలని, ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత సాధనకై జరుగుతున్న ఈ అంతిమ పోరాటంలో మాదిగ మాదిగ ఉపకులాల ప్రజలు రాజకీయాలకతీతంగా నేషనల్ హైవే దిగ్భంధంలో భారీ ఎత్తున పాల్గొనాలన్నారు. సామాజిక న్యాయమైన ఈ ఉద్యమానికి వివిధ రాజకీయ పార్టీల నేతలు సామాజిక ప్రజా సంఘాలు మద్దతు నివ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు పోలేని యాదయ్యమాదిగ, జిల్లా తిరుమలేష్‌మాదిగ, జిడిమడ్ల రమేష్ మాదిగ,గ్యార శ్రీనివాస్ మాదిగ,ఉట్కూరు శ్రీనివాస్ .మాతంగి యాదయ్య,.మేడి మల్లయ్య, మునుగోటి వెంకన్న, మేడి యల్లయ్య, ఉట్కూరు నర్సింహ్మ.మేడి నర్సయ్య, పాల్గొన్నారు.

# నేటి నుంచి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**డిండి,జనవరి 25 ప్రభాతవార్త**

ఈనెల 26 నుంచి డిండి (గుండ్లపల్లి) మండలం కిష్టంపల్లిగేట్ వద్ద మండలస్థాయి క్రికెట్ టోర్నీ నిర్వహించనున్నారు. వరికుప్పల శేఖర్ ఆధ్వర్యంలో జరగనున్న టోర్నమెంట్ లో ముఖ్య అతిథులుగా,కాంగ్రెస్‌పార్టీ ప్రచార కమిటీ సభ్యులు బిల్యానాయక్ , ఆదివాసీ జాతీయ కాంగ్రెస్‌పార్టీ కోఆర్డినేటర్ నేనావత్ కిషన్‌నాయక్, ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు జగన్ లాల్‌నాయక్,డిండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్ రెడ్డి గార్లు హజరు కానున్నారు. ఉదయం 8 గంటల లోపు గ్రౌండ్లో టీమ్స్ ఉండాలన్నారు. వి.వెంకటేష్, వి సైదులు, వి.రాజు, ఒ.సాయి, ఇ.రవి, వి.తిరుపతయ్య ఆర్గనైజర్లుగా వ్యవహరించనున్నారు. ఇతర వివరాలకు 7981950310, 9951034925, 9963232735, 9110522499 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని నిర్వాహకులు సూచించారు.

# సంక్షేమ పథకాలతో గ్రామాలలో అభివృద్ధిలో ముందజ

తిప్పర్తి,జనవరి,25ప్రభాతవార్త :

ప్రభుత్వ సంక్షేమ పథకాలతో గ్రామాలలో అభివృద్ధి ముందజలో ఉందని నల్లగొండ టిఆర్ఎస్ జెడ్పి ఫ్లోర్‌లీడర్ పాశం రాంరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని గంగన్నపాలెం గ్రామ పంచాయితీలో కంటివెలుగు కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మర్రి యాదగిరి, మండల వైద్యాధికారి అనూష, రైతుబంధు అధ్యక్షులు ముత్తినేని శ్యాంసుందర్‌లతో కలిసి పాల్గొని, ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గ్రామస్తులకు వివరించారు. కంటివెలుగు కార్యక్రమాన్నిప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను విజయవంతం చేసి ప్రజల మన్ననలు పొందాలని అననఆనరు. గ్రామంలో పలువురు వృధుద్దలకు తానే స్వయంగా తగ్గరుండి కంటి పరీక్షలు చేయించారు. వారికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని కోరారు. అదేవిదంగా గ్రామంలో నూతనంగా గ్రామపంచాయితీ భవన పనులు జరుగుతుండటంతో పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.గ్రామంలో గతంలో జరిగిన పనులు తెలుసుకుని ,



ఏవైనా పనులు మిగిలి ఉంటే,గ్రామాభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో తిప్పర్తి సర్పంచ్ రొట్టెల రమేష్, జాకటి మోష, సల్పరాజ్ శ్రీనివాస్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పాలనలోనే గ్రామాల అభివృద్ధి

## .. ఎమ్మెల్యే బాస్కర్‌రావు

అడవిదేవులపల్లి,25జనవరి,ప్రభాతవార్త:

బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతనే గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందాయని మిర్యాలగూడ నియోజకవర్గ శాసన సభ్యులు నల్లమోతు బాస్కర్‌రావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని పలు గ్రామాలలో ఎంజిఎన్ఆర్ఈజిఎస్ గ్రాంట్ ద్వారా మంజూరైన 70లక్షల రూపాయల నిధులతో చేపట్టిన సిసి రోడ్ల నిర్మాణ పనులకు 20లక్షలతోగోన్యతండాలో నూతన గ్రామ పంచాయితీ భవన నిర్మాణానికి ఎంపిపి బాలాజి నాయక్‌తో కలిసి ఆయన శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా బాస్కర్‌రావు మాట్లాడుతూ అడవిదేవులపల్లిలో 15లక్షలతో సిసిరోడ్, బాలెంపల్లిలో 5లక్షలతో, బంగారికుంట తండాలో 5లక్షలతో,జీలకరకుంట తండాలో 5లక్షలలతో , కొత్త నందికొండలో 5లక్షలతో, మొల్కచెర్లలో 5లక్షలతో ఉల్సాయిపాలెంలో 25లక్షలతో గోన్యతండాలో 5లక్షలతో సిసిరోడ్ల నిర్మాణ పనులకు నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి కుర్ర సేవ్యానాయక్, మాజి ఎంపిపి కురాకుల మంగమ్మ, మండల పార్టీ అధ్యక్షులు కురాకులచిన రామయ్య, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కొత్త మర్రెడ్డి, జిలకరకుంట తండా



సర్పంచ్ కుర్ర పకీర, బిఆర్ఎస్ నాయకులు గురవయ్య, ముత్యాలు, సూర్యనాయక్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు, పంచాయితీరాజ్ శాఖ డిఈ వెంకటేశ్వర్‌రావు, గ్రామ పార్టీ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# అంధత్వాన్ని దూరం చేయడమే లక్ష్యంగా కంటివెలుగు

అడవిదేవులపల్లి,25జనవరి,ప్రభాతవార్త:

అంధత్వాన్ని దూరం చేయడమే లక్ష్యంగా కంటివెలుగు కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బాస్కర్‌రావు అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిస్టాత్మకంగా చేపట్టిన రెండోవిడత కంటివెలుగు కార్యక్రమంలో భాగంగా అడవిదేవులపల్లి మండల కేంద్రంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిభిరాన్ని బుధవారం శాసన సభ్యులు బాస్కర్‌రావు సందర్శించారు. అనంతరం నేత్ర పరీక్షలు చేయించుకునే వారిని దృష్టి లోపాల గురించి అడిగి తెలుసుకున్నారు. శిభిరంవద్ద సౌకర్యాలను పరిశీలించి ,అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో డిప్యూటి డిఎంహెచ్ఓ కేస రవి,ఎంపిపి ధనవత్ బాలాజి నాయక్, జెడ్‌పిటిసి కుర్ర సేవ్యానాయక్, మాజి ఎంపిపి కురాకుల మంగమ్మ, మండల పార్టీ అధ్యక్షులు కురాకుల చిన రామయ్య, సర్పంచుల



ఫోరం అధ్యక్షులు కొత్త మర్రెడ్డి, జిలకరకుంట తండా సర్పంచ్ కుర్ర పకీర, బిఆర్ఎస్ నాయకులు గురవయ్య, ముత్యాలు, సూర్యనాయక్, ఎండివో మసూర్ షరీఫ్, ఇన్చార్జ్ తహసీల్దార్ రఘు, మండల వైద్యాధికారి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరు ఓటు నమోదు చేసుకోవాలి

## -తహసిల్దార్ రమణారెడ్డి

తిరుమలగిరి జనవరి 25 ప్రభాతవార్త

అర్హులైన వారందరు ఓటు నమోదు చేసుకోవాలని తహసిల్దార్ రమణారెడ్డి అనా న్నరు. బుధవారం మండలకేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తమ సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ నవసమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక క్కరు భాగస్వామ్యం కావాలన్నారు. ఓటుతో మంచి నాయకుడిని ఎన్నుకునే అవకాశం ఉందని తెలిపారు. ఈ కా ర్యక్రమంలో డిటి కళ్యాణ్, ఆర్ఐ ప్రసన్న, వీఆర్ఏలు నాగమల్లేష్, ఆగేష్, నాగయ్య, కంప్యూటర్ ఆపరేటర్లు రవికాంత్, నరేందర్, సిబ్బంది తదితరులు



# అప్పుల బాధతో యువరైతు ఆత్మహత్య

తిప్పర్తి,జనవరి,25ప్రభాతవార్త :



అప్పుల బాధతో పురుగులమందు తాగి యువ రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన తిప్పర్తి మండలంలో జరిగింది. పోలీసులు తెలిపిన ప్రకారం తిప్పర్తి మండలం ఇండ్లూరు గ్రామానికి చెందిన జెరిపోతుల నరేష్(29) తనకున్న 2ఎకరాల భూమితో పాటు మరో 5ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నాడు.ఈ విషయంలో మృతుడు నరేష్ 5లక్షల వరకు అప్పుచేసి తీర్చలేక పోయాడని, దీనికి తోడు పెండ్లయి 7సంవత్సరాలు అయినప్పటకి సంతానం కలుగపోవడంతో జీవితం మీద విరక్తి చెంది,ఈ నెల 20వ తేదీన తన వ్వవ సాయ బావి వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా, నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు అతని భార్య సంధ్య పిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# హేమ్లతండాలో ఉచిత పశువైద్య శిబిరం

మేళ్ళచెరువు జనవరి 25 ప్రభాతవార్త



మండలంలోని హేమ్లతండలో బుధవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర ్యంలో ఉచిత మెగా వైద్యశిబిరంను నిర్వహించారు. ఆవులకు, గేదెలకు, ఎద్దులకు, గొర్రెలకు, మేకలకు ఉచిత వైద్యంను చేసి ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమాలలో సర్పంచ్ భూక్యా భిక్షం, డా.ఉషారాణి, డా.రమేష్‌నాయక్, శేషగిరి, వెంకటేశ ్వర్లు, భగవాన్, శేఖర్‌తోపాటు గొర్రెల, మేకల,పశువుల పెంపకందారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# త్రిభాషా డిక్షనరీ అందజేత



తిరుమలగిరి జనవరి 25 ప్రభాతవార్త

గణతంత్ర దినోత్సవం సందర్భంగా తిరుమలగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు ఎం.ఎ.హకీం రచించిన త్రిభాషా డిక్షనరీ పుస్తకాన్ని తిరుమలగిరి మార్కెట్ చైర్మన్ కొమి ్మనేని స్రవంతి సతీష్‌కుమార్‌లు ఆవిష్కరించారు. త్రిభాషాడిక్షనరీని 6వతరగతి నుండి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు మారె ్కట్ చైర్‌పర్సన్ స్రవంతి సతీష్‌కుమార్ తన సొంత ఖర్చులతో ఈ పుస్తకాలను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు

# సిఎం సహాయనిధితో నిరుపేదల జీవితాలలో వెలుగులు

## - హుజూర్‌నగర్ శాసన సభ్యులు శానంపూడి సైదిరెడ్డి

*నేరేడుచర్లటౌన్ జనవరి 25 ప్రభాతవార్త*

ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజల జీవితాలలో వెలుగులు నింపుతుందని హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఆయన బుధవారం నేరేడుచర్లకు చెందిన ముగ్గురు లబ్ధిదారులకు రూ.2 లక్షల 11వేల సిఎం సహాయనిధి చెక్కులను బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షురాలు,వైస్ చైర్‌పర్సన్ చల్లా శ్రీలతారెడ్డి ఆధ్వర్యంలోపంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. మానవత దృక్పథంతో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి కెసిఆర్ ఆర్థిక సహాయం మంజూరు చేస్తున్నారని పేర్కొన్నారు. అట్టడుగు, బడుగు, బలహీనవర్గాలవారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఆసరాగా నిలుస్తుందన్నారు. బాధితులు అవసరమైన సమయంలో సిఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజకీయాలకు అతీతంగా సిఎంసహాయనిధి నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఈ



కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి పెదసైదులు, గ్రంథాలయ అభివృద్ధి కమిటి చైర్మన్ గుర్రం మార్కండేయ,బిఆర్ఎస్ నాయకులు గంట సైదులు, కొమ్మరాజు నరేష్, రూపాని ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# బహుజన సమాజాన్ని రక్షించడమే లక్ష్యం

*నేరేడుచర్లటౌన్ జనవరి 25 ప్రభాతవార్త*

సమాజంలో అధిక శాతంఉన్న బహుజనులను రక్షించుకోవడమే లక్ష్యమని బహుజన్ వాలంటరీ ఫోర్స్ రాష్ట్ర కో కన్వీనర్ సపావట్ బాబునాయక్ అన్నారు. ఆయన బుధవారం బహుజన్ వాలంటరీ ఫోర్స్ నూతన కమిటీల ఏర్పాటు సమావేశంలో మాట్లాడుతూ బహుజనులు ఐక్యమత్యంగా ఉండి అన్నిరంగాలలో అభివృద్ధి చెందాలన్నారు. అనంతరం హుజూర్‌నగర్ బివిఎఫ్ అసెంబ్లీ కన్వీనర్‌గా ఎ.కిరణ్‌కుమార్, కోకన్వీనర్‌గా షేక్ జానీ, గరిడేపల్లి మండల కన్వీనర్‌గా ఎ.సుధీర్, కోకన్వీనర్‌గా పి.సతీష్, నేరేడుచర్ల మండల కన్వీనర్‌గా డి.భాస్కర్, నేరేడుచర్ల పట్టణ కన్వీనర్‌గా జె.సతీష్‌లు



నియామకంకాగా నియామకపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ఇంఛార్జ్ రాపోలు నవీన్‌కుమార్, కొండమీది నర్సింహారావు, పెదపంగు ఉపేందర్, సుబ్బుగౌడ్, జిలకర రామస్వామి, సయ్యద్‌హుస్సేన్, అమరవరపు రమేష్, అమరవరపు వెంకటేశ్వర్లు, కర్రి సతీష్‌రెడ్డి, వాసా కరుణాకర్, పెదపంగ సురేష్, తక్కెళ్ల నాగార్జున, షేక్ నాగుర్‌బి తదితరులు పాల్గొన్నారు.

# శివ దీక్షా పరులకు అన్నదానం

*చౌటుప్పల్, జనవరి 25 ప్రభాతవార్త*

చౌటుప్పల్‌లోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో ఏర్పాటు చేసిన శివ దీక్షా శిబిరంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శివ స్వాములకు కట్ట లింగస్వామి-అర్చన దంపతులు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా అన్నదాన పోషకులను శివ స్వాములు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో శివ గురుస్వాములు ఆదిమూలం శంకర్, కుక్కల నరసింహ, జాలు శంకరయ్య, దోటి రమేష్, తిగుళ్ల వెంకటేశం, వెంకటరమణ, బీమగోని శ్రీరాములు, కొయ్యడ కృష్ణ, వెంకటరమణ, అంకం శ్రీను, అంజయ్య, నరసింహ, నోముల లింగస్వామి, పల్సం మధుసూదన్, లక్ష్మణ్, సుర్వి నర్సింహ, శ్రీను, కిరణ్, శ్రీమన్నారాయణ, ఆలయ అర్చకులు



సంతోష్‌కుమార్ తదితరులున్నారు.

## పెరుగుతున్న వ్యవసాయ ఖర్చులకు అనుగునంగా రుణాలను మంజూరు చేయాలి



*సంస్థాన్‌నారాయణపురం, జనవరి 25 ప్రభాతవార్త*

పెరుగుతున్న వ్యవసాయ సాగు ఖర్చులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వలు రైతులకు రుణాలను పెంచాలని తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి మండల అధ్యక్షులు ఏపూరి సతీష్ డిమాండ్ చేశారు. బుధవారం నీరు లేక ఎండిపోతున్న వరి పంటలను ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ ఆదాయానికి పన్ను అంటే రైతుకు వెన్నుపోటే అన్నారు. వ్యవసాయ సాగులో రోజు రోజుకు పెరుగుతున్న పెట్టుబడుల ఖర్చులతో అప్పుల బాదలతో తాళలేక మానసికంగా కుంగి కుశించి పోతున్నారన్నారు.

# ఆలయ నిర్మాణానాకి రూ.4 లక్షల విరాళం



*బీబీనగర్, జనవరి 25 ప్రభాతవార్త*

బీబీనగర్ మండలం మక్త అనంతారం గ్రామంలోని శివాలయ నిర్మాణ పనులకు జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి సమకూర్చిన రూ.4 లక్షల విరాళాన్ని బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచు పసులాది లావణ్య శ్రీనివాస్, వార్డు సభ్యులు, దేవస్థాన పాలకమండలి సభ్యులు తదితరులున్నారు.

# ప్రజలకు మెరుగైన సేవలందిస్తున్న ఆర్టీసి

*తిరుమలగిరి జనవరి 25 ప్రభాతవార్త*





తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసి ప్రయాణీకులకు మెరుగైన సేవలందిస్తుందని సూర్యాపేట డిపోమేనేజర్ సురేందర్ చెప్పారు. బుధవారం మండలకేంద్రంలో కళాకారుల చేత కళాప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసిలో 12 సంవత్సరాలలోపు విద్యార్థులకు, దివ్యాంగులకు, జర్నలిస్టులకు ఉచిత పాస్‌లు అందిస్తున్నామని తెలిపారు. ఆర్టీసి బస్సుల ప్రయాణం సురక్షితంగా ఉంటుందని ఆయన చెప్పారు. ప్రైవేట్ వాహనాలలో ప్రయాణం ఇరుకుగా ఉండి ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో సూర్యపేట డిపోకు చెందిన సిఐ నాగశ్రీ, నిర్మల, రాఘవులు, గని, రమేష్, యాదగిరిగుట్టడిపో, తిరుమలగిరి కంట్రోలర్ అనంతుల శ్రీనివాస్‌గౌడ్, తొర్రూర్ డిపో సేఫ్టీ వార్డెన్ ప్రభాకర్, ఆకుల యుగంధర్, చల్లా యాకూబ్‌రెడ్డి,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన కుంభమేళాకు భారీగా తరలి రండి



*తిరుమలగిరి జనవరి 25 ప్రభాతవార్త*

బుధవారం నుండి 30వ తేది వరకు గోద్రితండాలో జరుగుతున్న కుంభమేళా యాత్ర ధర్మజాగరణలకు గిరిజనులు అధికంగా తరలిరావాలని అఖిల భారత సహప్రముఖ్ ఏలె శ్యాం కోరారు. బుధవారం మండలంలోని నెలిబండతండాలో ఆయన మాట్లాడుతూ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ బంజారా ప్రవచనాలు, బోగ్ బండార్ వంటి ఆధ్యాత్మిక, ధార్మిక బంజారా సంస్కృతిని, ఐక్యతను కాపాడుకోవడానికి, ఇతర మతాలనుండి మత మార్పిడిలు ఆపా లని గిరిజనులు హిందువులు కారని ప్రేరేపితమైన వాతావరణాన్ని బంజార సమాజం కాపాడుకోవాలని కోరారు. కుంభమేళా యాత్రను సందర్శించుకోవడానికి వివిధ రాష్ట్రాల మంత్రులు, ముఖ్యమంత్రులు, ప్రముఖులు, గిరిజన సమాజ ప్రజలు పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నాటక, తెలంగాణప్రదేశ్, ధర్మజాగరణ లింగన్న, తెలంగాణ బంజార ధర్మజాగరణ సుభాజీవులు సంతోష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అమరుడైన సైనికుడా సాంగ్ పోస్టర్ ఆవిష్కరణ



*చౌటుప్పల్, జనవరి 25 ప్రభాతవార్త*

చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌లో అమరుడైన సైనికుడా సాంగ్ పోస్టర్‌ను ఇన్స్‌పెక్టర్ మల్లికార్జున్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాంగ్ డైరెక్టర్ ధీరజ్, యాక్టర్ పి.రాజు, కెమెరామెన్ శివరాంలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ వెంకటేశ్వర్లు, అంకిరెడ్డిగూడెం మాజీ సర్పంచు మల్లేశం, శ్రీకాంత్‌రెడ్డి, శేఖర్, రజనీకాంత్ తదితరులున్నారు.

## కన్నుల పండుగగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనము



**బీబీనగర్, జనవరి 25 ప్రభాతవార్త**

బీబీనగర్ జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 1981-82 ఎస్సెస్సీ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కొండమడుగులోని రాగాల రిసార్ట్‌లో బుధవారం కన్నుల పండుగగా నిర్వహించుకున్నారు. సుదీర్ఘ సమయం తర్వాత కలిసిన సందర్భంగా నాటి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆటా.. పాటలతో గడిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి సత్యనారాయణ, కొలను దేవేందర్‌రెడ్డి, జనుకుంట్ల బాలయ్య, గోలి సురేందర్‌రెడ్డి, బి.బాలేష్, కొండోజు ఆంజనేయులు, చెంగల్ శ్రీనివాస్, గోళి జ్యోతి, చిక్క భిక్షపతి, ఆర్.బాలమణి, రమాదేవి, పుష్ప, సాజిదాబేగం, ప్రవీణ్, బద్దం సంజీవరెడ్డి, సుకన్య, వాకిటి భూపాల్‌రెడ్డి, జెల్లా అంజయ్య, పెంచికల్ శ్రీనివాస్, ఆకుల కృష్ణ, టి.సత్తిరెడ్డి, బి.అశోక్, ముత్యాలు, గోపాల్, స్వామి, ఎం.వీరేశం, శివకోటి వీరస్వామి, జ్ఞానేశ్వర్, తంతెనపల్లి కృష్ణ, కొండోజు హరినాథ్ తదితరులున్నారు.

## సామాజిక బాధ్యత పట్ల అవగాహన ర్యాలీ అభినందనీయం

**హాలియా, ప్రభాతవార్త జనవరి 25:**



సమాజం పట్ల స్పృహ, బాధ్యతను ప్రజలకు గుర్తు చేస్తూ అవగాహన ర్యాలీని వినూత్నంగా నిర్వహించడం అభినందనీయమని హాలియా మున్సిపాలిటీ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, ఎస్.ఐ. క్రాంతికుమార్‌లు అన్నారు. బుధవారం హాలియా మున్సిపాలిటీలోని బ్రైట్ పాఠశాల విద్యార్థులు హాలియా ప్రధాన వీధుల వెంట అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఈసమాజంలో ప్రజలందరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని, ప్లాస్టిక్‌ను వినియోగించకుండా, ప్లాస్టిక్ వస్తువులకు బదులుగా ప్రత్యామ్నాయ వస్తువులను ఉపయోగించాలని, పర్యావరణాన్ని కాలుష్యం కానివ్వకుండా ఎవరి బాధ్యతను వారు నిర్వహించాలని, మొక్కలను నాటాలని వివిధ అంశాలపై ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బ్రైట్ పాఠశాల ప్రిన్సిపాల్ రాధిక, డైరెక్టర్లు కె.కోటిరెడ్డి, నరేందర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దహన సంస్కారాల ఖర్చులకు ఆర్థిక సహాయం

**హాలియా, ప్రభాతవార్త జనవరి 25:**



హాలియా మున్సిపాలిటీ 5వ వార్డుకు చెందిన గాదం సాయమ్మ(90) గత కొద్ది కాలంగా అనారోగ్యానికి గురి అయి బుధవారం మృతి చెందిందని సాయమ్మకు ఎవరూ లేకపోవడంతో అక్కడ చుట్టుపక్కల ప్రజలే బాగోగులు చూసేవారు మృతి చెందడంతో విషయం తెలుసుకున్న మున్సిపాలిటీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి అక్కడి వెళ్లి సాయమ్మ ద హన సంస్కారాలకి అయ్యే ఖర్చులకు 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకరి హనుమంతరావు, వర్కాల మల్లారెడ్డి, కమతం రామాంజిరెడ్డి, పాదం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫా కళాశాలలో ఓటర్ల దినోత్సవం

**హాలియా, ప్రభాతవార్త జనవరి 25:**

హాలియాలోని అల్ఫా జూనియర్, ఎమ్‌సీఎం డిగ్రీ కళాశాలలో ఓటర్ల దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మంజులత ఓటు హక్కు దాని యొక్క ప్రాధాన్యత గురించి విద్యార్థులకు తెలియజేశారు. సమాజంలో ఓటు వినియోగం అనేది మంచి పరిపాలన అందిస్తుందని ఓటును నోటుకు కాకుండా ప్రజలు స్వేచ్ఛాయుతంగా వాడుకోవాలని, కుల, మత, జాతికి కాకుండా నిష్పయంగా ఓటు వేయాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గంపల సత్యనారాయణ, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

చల్మారెడ్డిగూడెం పాఠశాలలో: అనుముల మండలం చల్మారెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించి గెలుపొందిన వారిని అభినందించారు. కార్యక్రమంలో



ప్రధానోపాధ్యాయులు దాసా వెంకన్న, ఉపాధ్యాయులు అకురాతి అమృతయ్య, పల్‌రెడ్డి నిర్మల, మందా సైదులురావుగౌతమ్, తుమ్మకొమ్మ రామకృష్ణ, వద్యా సునీత, గార్లపాటి శ్యామలాదేవి, తీగల మల్లీఖార్జున్, కోరేపాక చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పులిమామిడి గ్రామ నూతన కమిటీ ఎన్నిక

**హాలియా, ప్రభాతవార్త జనవరి 25:**

అనుముల మండలం పులిమామిడి గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఎన్నుకున్నారు. ఈసందర్భంగా గ్రామ అధ్యక్షులు మాలే జనారెడ్డి, ఉపాధ్యక్షులుగా బొమ్ముపాల మహేష్, నడ్డి నాగయ్య, వీరెల్లి శంకర్, ప్రధాన కార్యదర్శిగా మాలే లక్ష్మారెడ్డి, సంయుక్త కార్యదర్శిగా కన్నెబోయిన లింగయ్య, డైద యాదయ్య, ప్రచార కార్యదర్శిగా రుద్రాక్షి గణేష్, కోశాధికారిగా నకిరేకంటి మధు, కార్యదర్శి కంపసాటి రాము, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డేగోని కృష్ణ, ఉపాధ్యక్షులుగా మజ్జరి కోటయ్య, చెరుకుపల్లి రాజేష్, ప్రధాన కార్యదర్శిగా గుండెబోయిన రామాంజనేయులు, సంయుక్త కార్యదర్శిగా మజ్జారి ప్రవీణ్, సురభి కోటయ్య, నకిరేకంటి నాగయ్య, బొమ్ముపాల సైదులు తదితరులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మాలే అరుణసత్యనారాయణరెడ్డి, కుందూరు రాజేందర్‌రెడ్డి, తాటేపల్లి అశోక్, నకిరేకంటి సైదులు, మహేశ్వరం, వెంకటాచారి, బొమ్ముపాల రాములు, కొల్లు



కవితవెంకట్‌రెడ్డి, అడెపు కొండయ్య, కంపసాటి శ్రీను, మందడి సుధాకర్‌రెడ్డి, శ్రీను, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరికలు: ఎమ్మెల్యే భగత్

**హాలియా, ప్రభాతవార్త జనవరి 25:**

ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. బుధవారం హాలియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో త్రిపురారం మండలం రాగడప, కంపసాగర్ గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరగా వారికి ఎమ్మెల్యే భగత్ బీఆర్ఎస్ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గ్రామాలు, పట్టణాలు అనే తేడా లేకుండా తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధికి దేశమంతా ఆదరిస్తోందన్నారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బొల్లం జయమ్మ, మార్కెట్ చైర్మన్



మర్ల చంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీ దూళిపాల రామచంద్రయ్య, దస్తగిరి, సైదులు, కొండలు, దాసరి, కోటయ్య, బొల్లం రవి, తాటి సత్యపాల్ తదితరులు పాల్గొన్నారు.

# మ్యాథ్స్ ఓలంపియాడ్‌లో లక్ష్య పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**హాలియా, ప్రభాతవార్త జనవరి 25:**

జాతీయ స్థాయి మ్యాథ్స్, సైన్స్ ఒలంపియాడ్‌లో హాలియా మున్సిపాలిటీలోని లక్ష్య హైస్కూల్‌కు చెందిన 10 మంది విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచారు. జూప్రైమరీ లెవల్‌లో నాల్గవ తరగతి నుంచి కోహనరెడ్డి, ఐదవ తరగతి నుంచి కార్తీకేయ సాక్షితరెడ్డి, హర్షవర్ధన్, మనోజ్, చైత్రిక, 6వ తరగతి నుంచి నిత్యరెడ్డి, 8వ తరగతి అభిలాష్, 9వ తరగతి నుంచి రాంచరణ్, ఐదవ తరగతి నుంచి జయశ్వంత్, లోకేష్‌లు జాతీయ స్థాయిలో ఫిబ్రవరి 23న నిర్వహించే రెండవ లెవల్ పరీక్షకు ఎంపికైనట్లు పాఠశాల యాజమాన్యం పేర్కొన్నారు. మ్యాథ్స్ ఒలంపియాడ్‌లో ఒకే పాఠశాల నుంచి 10 మంది విద్యార్థులు ఎంపిక కావడం పట్ల పాఠశాల చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, డైరెక్టర్లు సర్వనేని సతీష్, నాగెండ్ల విజయభాస్కర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులను, తల్లి తండ్రులను అభినందించారు.



# రైతు సమస్యల పరిష్కారాలకై ధర్నా

**భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:**

భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని జూలూరు గ్రామంలో గల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ముందు జరిగే ఈనెల 30వ తేదీన జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, సింగల్ విండో డైరెక్టర్ అందెల జ్యోతి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి అనానరు. బుధవారం రోజున పిల్లాయపల్లి గ్రామంలో రైతు సంఘం ఆధ్వర్యంలో సభ్యత కార్యక్రమం నిర్వహించి, అనంతరం వారు మాట్లాడుతూ.. రైతాంగానికి అన్ని విధాల ప్రభుత్వం నుండి సహకారం అందించడానికి తగిన సూచనలు సలహాలు చైతన్యం కల్పించడానికి నూతన వ్యవసాయ విధానాన్ని తెలియజేయడానికి ఏర్పాటు చేసిన ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం నేడు అవినీతికి మారిందని అన్నారు. జూలూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో రైతుల నుండి వచ్చిన వడ్డీలు



చెల్లిస్తుంటే ఆ వడ్డీలను సొసైటీ ఖాతాలో జామ చేయలేదని రైతుల సొమ్మును యధావిధిగా ఖతాలలో జామ చేయాలని వెంటనే సమస్యను పరిష్కరించి రూ.44లక్షల వెంటనే రికవరీ చేయాలని అవకతవకలకు పాల్పడిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని, పెద్ద ఎత్తున ఈనెల 30 తేదీన జూలూరులో జరిగే కార్యక్రమంలో రైతులు పెద్ద ఎత్తున పాల్గొని ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియన్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి పగిళ్ళ లింగారెడ్డి, కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు, గూడూరు బుచ్చిరెడ్డి, మండల కమిటీ సభ్యులు మార్త సత్యనారాయణ, నాయకులు కాగు ఆంజనేయులు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ ర్యాలీని విజయవంతం చేయాలి

**వేములపల్లి, జనవరి 24 ప్రభాతవార్త:**

దేశంలో రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్రంలోని బిజెపి సర్కారు నియంతృత్వ పోకడకు వ్యతిరేకంగా రైతులకు రైతాంగ పోరాటాలకు మద్దతుగా జనవరి 26న మిర్యాలగూడలో జరిగే ట్రాక్టర్ ర్యాలీలో రైతులందరూ పాల్గొని విజయవంతం చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పాదూరు శశిధర్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం వేములపల్లి మండల కేంద్రంలో ట్రాక్టర్ ర్యాలీ విజయవంతం చేయాలని ప్రచారం నిర్వహించి కరపత్రాలను విడుదల చేశారు. ట్రాక్టర్ ఉన్న ప్రతి ఒక రైతు ర్యాలీలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు పాల్వాయి రాంరెడ్డి, వేములపల్లి వైస్ ఎంపిపి



పాదూరు గోవర్ధన, ఎంపిటిసి చల్లబోట్ల చైతన్యప్రణీత్‌రెడ్డి, సీపీఎం పార్టీ నాయకులు పుట్టల సైదులు, కోడిరెక్క వెంకన్న, బొంగర్ల వెంకటయ్య, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# వేములపల్లిలో కంటివెలుగుకు అపూర్వ స్పందన

**-మండల వైద్యాధికారి డా.సుచరిత**

**వేములపల్లి, 24 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమానికి వేములపల్లిలో ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తుందని మండల వైద్యాధికారి డా.సుచరిత అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కంటివెలుగు వైద్య పరీక్షల కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేములపల్లి మండల కేంద్రంలో 2904 మంది జనాభాకు గాను నీటి వరకు 442మందికి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి 157మందికి ఉచితంగా కళ్ళజోళ్లు, మందులు ఇవ్వడం జరిగిందన్నారు. 60మందికి కంటి ఆపరేషన్ చేయుటకు ప్రభుత్వ ఆసుపత్రికి పంపించగా మరో 41మందికి ప్రత్యేక




కళ్ళజోళ్లు తయారు చేయడం కోసం సిఫార్సు చేయడం జరిగిందన్నారు. ప్రజలు ప్రభుత్వం కల్పించిన ఉచిత కంటి వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంటివెలుగు ప్రోగ్రాం వైద్యాధికారులు, సిబ్బంది డా.సంజయ్, డా.రోహిత్, పద్మ, శ్రీను, శైలజతో పాటు ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# టిటిఏ కార్యనిర్వాహక ఉపాధ్యక్షునిగా నర్సింహారెడ్డి

**మట్టంపల్లి జనవరి 25 ప్రభాతవార్త**



తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్‌లో సూర్యపేట జిల్లా మట్టంపల్లికి చెందిన ఎన్నారై దొంతిరెడ్డి నర్సింహారెడ్డికి చోటు దక్కింది. తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ ఎన్నికలలో మట్టంపల్లికి చెందిన ఎన్నారై నర్సింహారెడ్డి కార్యవర్గ ఉపాధ్యక్షునిగా ఎన్నికైనట్లు ఆయన బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. అమెరికాలో క్యాన్సర్ చికిత్స మందుల తయారీలో శాస్త్రవేత్తగా పని చేస్తున్నారు. టిటిఏ 2023-24 సంవత్సరానికి నూతన కార్యవర్గంను ఎన్నుకుంది. దీనిలో ఆయనకు చోటు దక్కడం పట్ల పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు.

# ఆధునిక పద్ధతులతో దిగుబడి పెంచుకోవాలి



**దామరచర్ల జనవరి 25 ప్రభాతవార్త**

ఆధునిక వ్యవసాయ పద్ధతులు అవలంబించి వ్యవసాయంలో దిగుబడి సాధించాలని జిల్లావ్యవసాయాధికారిణి సుచరిత కోరారు. బుధవారం మండలంలోని వీర్లపాలెంలోని వ్యవసాయక్షేత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. పిఎం కిసాన్ యోజనకు ప్రతి ఒక రైతు కెవైసి ఆన్‌లైన్ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి పార్వతి, విస్తరణ అధికారులు ప్రియాంక, రమేష్, కృష్ణ, పలువురు రైతులు పాల్గొనా న్నరు.

# డివైడర్‌ను తొలగించాలని

## కమీషనర్‌కు వినతి పత్రం

**హాలియా, ప్రభాతవార్త జనవరి 25:**



ఎన్‌హెచ్ 565 మిర్యాలగూడ రోడ్డు నందు హాలియా మున్సిపాలిటీ 11,12 వార్డు వీరయ్య నగర్‌కు వెళ్లే రమదారి వద్ద ఉన్న డివైడర్‌ను తోలగించాలని హాలియా మున్సిపాలిటీ కమీషనర్ వీరారెడ్డికి 11వ వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, 12వ వార్డు కౌన్సిలర్ బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ వర్ర వెంకట్‌రెడ్డిలు బుధవారం వినతి పత్రం అందజేశారు. జుపజలు సెంటర్‌కి వెళ్లాలన్నా, మిర్యాలగూడ రోడ్డుకు వెళ్లాలన్నా బస్టాండ్ వద్దకు వెళ్లి తిరిగి వస్తుందని దీని వల్ల రాంగ్ రూట్లో వెళ్లి ప్రమాదాల భారీన పడుతున్నారని తక్షణమే ఎన్‌హెచ్ 565 అధికారులతో సంప్రదించి ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని డివైడర్‌ను తొలగించాలని వినతి పత్రంలో కోరారు.

# అక్రమ లెఅవుట్లపై చర్యలు

## తీసుకోవాలని వినతి

**హాలియా, ప్రభాతవార్త జనవరి 25:**



మున్సిపాలిటీ పరిధిలో అక్రమంగా ఏర్పాటు చేసిన అక్రమ లేఅవుట్లపై చర్యలు తీసుకోవాలని ఇబ్రహీంపేట గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త లింగాల ప్రభాకర్ బుధవారం హాలియా మున్సిపాలిటీ కమీషనర్ కందిమళ్ల వీరారెడ్డికి వినతి పత్రం అందజేశారు. మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపేట, మదారిగూడెంతో పాటు పట్టణంలోని పలు ప్రాంతాల్లో అక్రమ లేఅవుట్లు ఏర్పాటు చేసి మున్సిపాలిటీకి రావాల్సిన 10 శాతం భూమిలో పార్కులు ఏర్పాటు చేయకుండానే వెంచర్ నిర్వహాకులు విక్రయిస్తున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. పార్కుల కోసం వెంచర్లతో 10 శాతం భూమిని చూపించి అట్టి భూమిని ప్లాట్లుగా చేసి విక్రయిస్తున్నట్లు అరోపించారు. దీనిపై సమగ్ర విచారన చేయాలని కోరారు.

# 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటర్‌గా పేరు నమోదు చేసుకోవాలి



**మట్టంపల్లి జనవరి 25 ప్రభాతవార్త**

13వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా బుధవారం మండలకేంద్రంలోని తహసిల్దార్ కారా ్యలయ ఆవరణలో జాతీయ ఓటర్ల దినోత ్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ ఓటర్ల దినోత్సవం పాటను పాడి అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా వారి సందేశాన్ని వినిపించడం జరిగింది. ఇట్టి కార్య క్రమంలో మట్టంపల్లి తహసిల్దార్ సాయగౌడ్ పాల్గొని మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండినప్రతి ఒక్కరు ఓటర్‌గా పేరు నమోదు చేసుకోవాలని ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయబ్ తహసిల్దార్ అనిల్‌బాబు, ఎంపిఎస్‌వో అశోక్‌బాబు, ఆర్ఐ సుజిత్, ఎంపివో ఆంజనేయులు, నూతన ఓటర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ అధ్వర్యంలో సంతకాల సేకరణ: అజారుద్దీన్



మిర్యాలగూడ క్రైం,జనవరి 25 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ నియామకాల్లో అవలంభించిన విధానాలు నిరసిస్తూ బుధవారం మిర్యాలగూడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ అజారుద్దీన్ అధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డి, జిల్లా అధ్యక్షులు గౌని రాజారమేష్‌ల అదేశాల మేరకు నిర్వహించిన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో యువత ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా సంతకాలు చేసినట్లు పేర్కొన్నారు. అనంతరం అజారుద్దీన్ మాట్లాడుతూ నిబంధనలతో సంబంధం లేకుండా క్యాలిపై అయిన వారందర్నీ వెయిన్స్ పరీక్షకు అనుమతించాలని, హైకోర్టు తీర్పు ప్రకారం ఏడు మార్కులు కలపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి , జిల్లా ప్రధానకార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, కౌన్సిలర్లు రామకృష్ణ, శేఖర్‌రెడ్డి, నాయకులు సంజీవ, కిషన్‌నాయక్, శివనాయక్, ఫరేజ్‌ఖాన్, సతీష్, చంటి, సురేష్, ఇమ్రాన్ పాల్గొన్నారు.

## ముమ్మరంగా కంటి వెలుగు కార్యక్రమం

త్రిపురారం, జనవరి 25 ప్రభాతవార్త

మండలకేంద్రంలోని రైతువేదిక, రాజేంద్రనగర్ గ్రామాల్లో కంటి వెలుగు శిబిరాలలో కంటి పరీక్షలు మండల వైద్యాధికారి డాక్టర్ రమావత్ శంకర్ అధ్వర్యంలో ముమ్మరం జరుగుతున్నాయి. అయా పరీక్ష శిబిరాల బృందం నాయకులు తావునాయక్, లక్ష్మినారాయణల పర్యవేక్షణలో వైద్యులు సంజయ్, ముబాసిరోద్దీన్‌లు బుధవారం 250మందికి పరీక్షలు నిర్వహించి అవసరమైన అద్దాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ లలితకుమారి, పంచాయతీ కార్యదర్శులు వెంకటేశ్వర్లు , రాధిక తదితరులు పాల్గొన్నారు.

## బీసీ గురుకులంలో మాక్ పోలింగ్

నాగార్జునసాగర్, జనవరి 25 ప్రభాతవార్త:



జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా బుధవారం నాగార్జునసాగర్ బీసీ గురుకుల డిగ్రీ ఇంటర్ పాఠశాల విద్యార్థులతో మాక్‌పోలింగ్ నిర్వహించి ఓట్లు లెక్కించి ప్రజాప్రతినిధుల ఎంపికను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రజనీకాంత్ మాట్లాడుతూ విద్యార్థులు, ప్రజాప్రతినిధులు ఎంపికను దీని ద్వారా సులభంగా విద్యార్థులు అర్థం చేసుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘీకశాస్త్రం ఉపాధ్యాయునిలు గాయత్రి, లక్ష్మిఆదిలక్ష్మి, శరత్ ఏటిపి హేమలత, ఉపాధ్యాయులు ఆంజనేయులు, చంద్రమౌళి, నరేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్

నార్కట్‌పల్లి, జనవరి 25 ప్రభాతవార్త



ప్రసిద్ధ శైవ క్షేత్రంగా విరాజిల్లుతున్న చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఈ నెల 28 నుండి నిర్వహించనున్న స్వామి వారి బ్రహ్మోత్సవాల జాతర సందర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా చూడాలని, అన్ని ఏర్పాట్లను సమయానుసారంగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. బుధవారం చెర్వుగట్టుపై జరుగుతున్న ఏర్పాట్లను ఆయన నల్లగొండ ఆర్‌డిఓ జయచంద్రరెడ్డి తో కలిసి పరిశీలించారు. బ్రహ్మోత్సవాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అన్నారు. ఆయన వెంట స్థానిక తహశిల్దార్ మురళి మోహన్ , దేవాలయ కార్యనిర్వహణ అధికారి నవీన్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

## మహనీయుల త్యాగఫలమే నేటి స్వేఛ్ఛా స్వాతంత్ర్యములు- వైస్ ఎంపిపి

నార్కట్‌పల్లి, జనవరి 25 ప్రభాతవార్త



ఎందరో స్వాతంత్ర్య సమయోధులు , లౌకికవాదులు కార్ల్ మార్క్స్, డా॥బి.ఆర్.అంబేద్కర్, మహాత్మా జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే, మహనీయులు ఆనాడు చేసిన త్యాగఫలమే నేడు మనము అనుభవిస్తున్న స్వేఛ్ఛా స్వాతంత్ర్యాలని అనుభవిస్తున్నామని మండల ప్రజాపరిషత్ ఉపాధ్యక్షుడు కల్లూరి యాదగిరి గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో కేవీపిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2023 కాలమానిని మరియు డైరీలను ఆయన కివిపిఎస్ జిల్లా కమిటి సభ్యులు దండు రవి , సిపిఐఎం మండల కార్యదర్శి చెరుకు పెద్దులులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. కెవిపిఎస్ చేస్తున్న పోరాటాలతోనే నేడు లౌకిక వాదం కొనసాగుతుందని పేర్కొన్నారు. మనువాదంపై, మతోన్మాదులపై నిత్యం పోరాడాల్సిన దుస్థితి ఏర్పడిందని, సమాజంలో తరతరాలుగా వస్తున్న అసమానతలు తొలగిపోయి ఆర్థికంగా సామాజికంగా ప్రజలందరూ అభివద్ధి చెందినప్పుడే ఈ సమాజం ముందుకు పోతుందని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు చింతపల్లి బయ్యన్న, మత్స్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గాలి నర్సింహ్మా, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటి సభ్యులు కొప్పు శ్రవణ్, బోయపల్లి శ్రీనివాస్, ఆంజనేయులు, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## నూతన అధ్యక్షుని ఎన్నిక

నార్కట్‌పల్లి, జనవరి 25 ప్రభాతవార్త

నార్కట్‌పల్లి మండలంలోని చౌడంపల్లి గ్రామానికి చెందిన చెరుకుపల్లి శాంతి కుమార్‌ను బిఎస్పీ పార్టీ మండల నూతన అధ్యక్షునిగా నియమించినట్లు నియోజకవర్గ అధ్యక్షుడు గద్దపాటి రమేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. అక్కెనపల్లి గ్రామానికి చెందిన బెట్టంకి గణేష్ యాదవ్‌ను ఉపాధ్యక్షునిగా నియమిస్తున్నామని తెలిపారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష ఉపాధ్యక్షులు మాట్లాడుతూ తమను నమ్మి ఇంతటి బాధ్యతలను అప్పజెప్పిన మహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జ్ ప్రియదర్శిని మేడి మరియు అధ్యక్షులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. నకిరేకల్‌లో నీలి జెండా ఎగరడానికి పూర్తి కృషి చేస్తామని అన్నారు. తమ ఎన్నికకు సహకరించిన జిల్లా నాయకులకు మండల గ్రామ శాఖ నాయకులు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేయించుకోవాలి



అర్వపల్లి, జనవరి 25, ప్రభాతవార్త:

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేయించుకోవాలని ఎంపీపీ మన్నే రేణుక లక్ష్మీ నర్సయ్యయాదవ్ కోరారు. మండల పరిధిలోని కుంచమర్తి గ్రామంలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలని ప్రతిజ్ఞ చేయించారు. సర్పంచ్ ఉపేంద్ర లింగరాజు, గ్రామ కార్యదర్శి రవీందర్‌రెడ్డి, అంగన్వాడి టీచర్ తొనుకున్నూరి సంధ్య, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## బట్రాజుల అధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం



మిర్యాలగూడ అర్బన్, జనవరి 25 ప్రభాతవార్త

బట్రాజుకులాన్ని కించపరిచే విధంగా వ్యాఖ్యాలు చేసిన సినీగేయ రచయిత అనంత శ్రీరామ్, త్రిపురనేని చిట్టిబాబులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం జిల్లా బట్రాజు సంఘం సభ్యులు మిర్యాలగూడ టౌటూన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బట్రాజు కులస్తులను అవమానపరిచిన వారిద్దరిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసింహరాజు, ఋషికేశ్వర్‌రాజు, పిచ్చయ్యరాజు, సత్యనారాయణరాజు, వెంకటేశ్వరాజు, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడను నూతన జిల్లాగా ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు వినతి

మిర్యాలగూడ రూరల్, జనవరి 25 ప్రభాతవార్త



ప్రత్యేక జిల్లా సాధన ఉద్యమం బుధవారం నాటికి 200 రోజుకు చేరింది. అందోళనల్లో భాగంగా మిర్యాలగూడ నియోజకవర్గాన్ని నూతన జిల్లాగా ప్రకటించాలని కోరుతూ నల్లగొండ జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డికి బంటు వెంకటేశ్వర్లుముదిరాజ్, ఫారూక్‌లు వినతిపత్రాన్ని అందజేశారు. కలెక్టర్ స్పందించి వ్యవసాయ, బౌగోళిక, పారిశ్రామిక రంగాలతో పాటు రోడ్డు, రైలు రవాణా మార్గాలు కలిగియున్న మిర్యాలగూడ జిల్లా ఏర్పాటుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి చొరవచూపాలన్నారు.

## ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం

త్రిపురారం, జనవరి 25 ప్రభాతవార్త



జాతీయ ఓటరు దినోత్సవాన్ని బుధవారం తహశీల్దార్ కెసి ప్రమీల అధ్వర్యంలో కార్యాలయం నుండి ర్యాలీ నిర్వహించి ప్రధాన రహదారుల కూడలిలో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలనను సవరించి అర్హులందరూ ఓటర్‌గా నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహశీల్దార్ గాదె సైదులు, అర్‌లు గుండెబోయిన సైదులుయాదవ్, వంగూరి ఝూనీస్, సిబ్బంది లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



అర్వపల్లి, జనవరి 25, ప్రభాతవార్త: ఆర్టీసీ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ అర్వపల్లిలో బుధవారం ఆర్టీసీ కళాజాత ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది రాఘవులు, ఘని రమేస్, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉర్సు ఉత్సవాలకు ముస్తాబైన మహబూబా దర్గా

### 26 నుండి 28 వరకు జరగనున్న ఉత్సవాలు

పెన్‌పహాడ్, జనవరి 25, ప్రభాతవార్త:



మండల పరిధిలోని దూపహాడ్ గ్రామంలో భక్తులకు కొలువై కొంగు బంగారంగా విరాజిల్లుతున్న మహబూబా దర్గా ఉర్సు ఉత్సవాలకు దర్గాను నిర్వాహకులు అందంగా ముస్తాయి చేశారు. ఈ నెల 26 నుండి 28 వరకు మూడు రోజుల పాటు నిర్వహకులు గోపగాని వెంకటేశం ఆధ్వర్యంలో నిర్వహించే ఈ ఉత్సవాలకు మండలంలోని గ్రామాలతో పాటు సమీప మండలాలైన చివ్వెంల, గరిడేపల్లి, మునగాల, సూర్యాపేట, నేరేడుచర్ల, హుజూర్ నగర్ మండలాల నుండి పవిత్ర గందాన్ని అందుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతారు భక్తులు సౌకర్యార్థం అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

# రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలి



నూతనకల్, జనవరి 25, ప్రభాతవార్త: మండల కేంద్రంలో చేపట్టిన రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి తొట్ల ప్రభాకర్ డిమాండ్ చేశారు. బుధవారం సూర్యాపేట దంతాలపల్లి ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించి మాట్లాడారు. ట్రాపిక్ అంతరాయం కలిగించే రోడ్డు కిరువైపులో ఉన్న చెట్లను కొంతమేరకే తొలగించడంతో ట్రాపిక్ అంతరాయం కలుగుతుందని చెట్లను పూర్తిస్థాయిలో తొలగించి అంతరాయం లేకుండా చూడాలన్నారు. చెట్లను పూర్తిస్థాయిలో తొలగించకపోవడంతో ట్రాపిక్ అంతరాయంతో పాటు ప్రమాదాలు సంబవిస్తున్నాయని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్లు రోడ్డు విస్తరణ పనులు జాప్యం చేస్తూ నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. అదికారులు స్పందించి రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేయాలన్నారు. లేని పక్షంలో ధర్నాలు, రాస్తారోకో నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చరుకంటి విజయరెడ్డి, మధుసుదన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, దీకొండ వీరన్న, ఉప్పలయ్య, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు శిబిరం పరిశీలన



అర్వపల్లి, జనవరి 25, ప్రభాతవార్త: జాజిరెడ్డిగూడెంలో జరుగుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీడీవో ఉమేష్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామంలో ప్రజలకు కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు, అద్దాలు పంపినీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటి వెలుగు వైద్యాదికారి డాక్టర్ చినపాక మణిరత్నం, సిహెచ్‌ఓ ఎల్. చరణ్, పంచాయితీ కార్యదర్శి నెహ్రూ, వైద్య సిబ్బంది, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రెండేళ్లకొకసారి కార్యవర్గ ఎన్నికలు జరపాలి

చిట్యాల రూరల్, జనవరి 25 ప్రభాతవార్త

చిట్యాల లారీ ఓనర్స్ అసోసియేషన్ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతి రెండేళ్లకొకసారి నూతన కార్యవర్గ ఎన్నికలు జరపాలన్నారు. 2013లో ఎన్నిక కాబడిన కార్యవర్గం నేటికీ కొనసాగుతుందన్నారు. ఆఫీస్ లావాదేవీలు 2013 సంవత్సరం నుండి నేటి వరకు కూడా తెలియపరచలేదని, ప్రస్తుత అసోసియేషన్ అధ్యక్షుడు పాటి నర్సింహారెడ్డికి అసోసియేషన్ సమస్యల గురించి ఎన్నిమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా లారీల కిరాయి విషయంలో, లారీల ఎగుమతి, దిగుమతి విషయంలో లారీ ఓనర్లు వివిధ రకాల సమస్యలు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అసోసియేషన్ పరిధిలోని పలు సమస్యలపై చర్చించేందుకు గాను ఆదివారం సమావేశం నిర్వహించనున్నట్లు పలువురు సభ్యులు తెలిపారు.

# పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

చిట్యాల రూరల్, జనవరి 25 ప్రభాతవార్త



అప్పుల ఊబిలో కూరుకుపోతున్న పత్తి రైతులకు ప్రభుత్వం మద్దతు ధర కల్పించి ఆదుకోవలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ డిమాండ్ చేశారు. మండలంలోని తాళ్లవెల్లంల గ్రామంలో బుధవారం సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా సమస్యల సర్వే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులు ఇళ్లల్లో నిల్వ చేసిన పత్తిని ఈ సందర్భంగా పరిశీలించారు. పత్తి పంటకు పెట్టిన పెట్టుబడులు రాక రైతులు నానా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. పత్తి చేలలో కూలీ పనులు చేసిన వారికి కేలీ డబ్బులు ఇచ్చే పరిస్థితుల్లో కూడా రైతులు లేరని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశ వ్యాప్తంగా రైతు సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 26న జరిపే ట్రాక్టర్ ర్యాలీ, ఆందోళనల్లో భాగంగా రైతులు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పామనుగుల్ల అచ్చాలు, వివిధ ప్రజా సంఘాల నాయకులు జిట్ట సరోజ, ఐతరాజు నర్సింహ, నకిరేకంటి రాములు, కట్ట వెంకటేశం, కందుల అనిత, కొమ్మనపల్లి గోపాల్, పామనుగల్ల దశరథ, ఏర్పుల పర్వతాలు, తన్నీరు చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# బాలల పరిరక్షణ సమితి సమావేశం

చిట్యాల రూరల్, జనవరి 25 ప్రభాతవార్త



మండల పరిధిలోని గుండ్రాంపల్లి గ్రామంలోని గ్రామపంచాయితీ కార్యాలయంలో బుధవారం బాలల పరిరక్షణ సమితి సమావేశాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ రత్నం పుష్పమ్మ నర్సింహ మాట్లాడుతూ గ్రామంలో బాలికలపై లైంగిక వేధింపులు, బాల్య వివాహాలు జరగకుండా చూడాలన్నారు. బాలబాలికలు ప్రతి ఒక్కరు బడికి వెళ్లే విధంగా చూడాలని, పిల్లలకు ఎలాంటి సమస్యలు వచ్చినా కమిటీ సభ్యులు పరిష్కరించాలని, అవసరమైతే సంబంధిత అధికారులకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి దుబ్బ పద్మ, ఉపసర్పంచ్ రాచకొండ శ్రీనివాస్, గ్రామపంచాయితీ కార్యదర్శి కిష్టయ్య, కమిటీ సభ్యులు లక్ష్మమ్మ, జంగమ్మ, ఇందిర, కళమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహకారంతోనే దర్గా అభివృద్ది



పాలకవీడు, జనవరి 25 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి కెసిఆర్ ఎస్‌డిఎఫ్ నిధులు రూ. 50 లక్షలు జాన్‌పహాడ్ దర్గా మౌళిక సదుపాయాల అభివృద్ధికి కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. బుధవారం జాన్‌పహాడ్ దర్గాను దర్శించుకున్న అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉత్సవాల పేరుతో భక్తుల వద్ద అక్రమ వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. ఉర్సు ఉత్సవాలకు శుక్రవారం రాష్ట్ర మంత్రులు మహ్మద్ ఆలీ, జగదీష్‌రెడ్డి, ఎంపి బడుగుల లింగయ్యయాదవ్, ఎమె ్మల్యేలు హాజరవుతున్నట్లు తెలిపారు. ఉర్సు ఉత్సవ ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు. భక్తులకు ఇబ ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉ ండాలన్నారు. ఆయన వెంట అంజిరెడ్డి, దర్గారావు, సత్యనారాయణరెడ్డి, సైదులు తదితరులు ఉన్నారు.

## ప్రతి పల్లెకు రవాణా వసతులను కల్పించాలి

గుండాల,ప్రభాతవార్త :



ప్రతి పల్లెకు రవాణా సౌకర్యం అందేలా చొరవ తీసుకోవాలని ఎంపీపీ వైస్ చైర్మన్ మహేశ్వరం మహేందర్‌రెడ్డి యాదగిరిగుట్ట డిపో మేనేజర్‌కు విజ్ఞప్తి చేశారు. గుండాల మండలంలోని ప్రధాన రహదారుల గుండా లేకపోవడంతో ప్రైవేటు వాహనాల్లో ప్రజలు ప్రయాణం చేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని గుట్ట డిపో మేనేజర్‌కు విన్నపించారు. సమస్యను పరిష్కరించేందుకు నావంతు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ బి.శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రజల వద్దకు ఆర్టీసీ సేవలను నినాదంతో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మేనేజింగ్ డైరక్టర్ విసి సజ్జనార్ నూతనంగా ప్రవేశపెట్టిన ప్రజల వద్దకు ఆర్టీసీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పిట్టల హేమలత, వంగాల గ్రామ సర్పంచ్ పాల అబ్బులు, షాపూర్ ఎంపీటీసీ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సుపరి పాలనకు ఓటు హక్కు కీలకం

## -గుండాల తహసీల్దార్ జ్యోతి

గుండాల ప్రభాతవార్త: దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటు హక్కును నమోదు చేసుకుని వినియోగించు కోవాలని గుండాల తహసీల్దార్ జ్యోతి కోరారు. బుధవారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జి.ప.ఉ.పాఠశాలలో విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించి మాట్లాడుతూ.. ఓటు హక్కు భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిన హక్కు అని ప్రజాస్వామ్యంలో విద్యార్థులు ఓటు విలువను తెలుసుకోవాలన్నారు. సుపరి పాలనకు ఓటు హక్కు కీలకం, ఓటు హక్కు నీతికి నిజాయితీకి తావిస్తూ ప్రజాయుధంలా ఉపయోగించుకుని, సమర్థ వంతమైన సుపరిపాలనకు ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛగా ప్రతి ఓటరు తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. పాఠశాల నుండి విద్యార్థులతో మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి స్థానిక బస్టాప్ వద్ద మానవ హారం నిర్వహించి రాజ్యాంగ బద్ధంగా ఎన్నికల నియమావాలికి, నీతికి నిజాయితీకి కట్టుబడి, ప్రలోభాలకు లోనవ్వకుండా నవ భారతసమ సమాజా నిర్మాణానికి తన వంతు కృషి చేస్తామని మూకుమ్మడి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వెంకటేశ్వర్లు, బిఎల్ఓలు, ఉపాధ్యాయులు గిరి, కె.రవి, మహిళా ఉపాధ్యాయునిలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# బిజేపీలోకి చేరికలు

గుండాల,ప్రభాతవార్త : మండలంలోని మరిపడిగ గ్రామంలో ఆలేరు మాజీ మార్కెట్ చైర్మన్ పడాల శ్రీనివాస్ బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మరాఠీ బీరప్ప ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఆయా పార్టీలకు రాజీనామాలు చేసి బిజెపి పార్టీలో చేరారు. చేరిన వారిలో కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు బోయిని శ్రీనివాస్‌తోపాటు వివిధ పార్టీలకు చెందిన 30 మందికి పైగా యువకులు ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్ సమక్షంలో పార్టీలో చేరారు. అదేవిధంగా కొన్ని రోజుల క్రితం మరణించిన బీజేపి కార్యకర్త గుడేపు నరేష్ కుటుంబాన్ని పడాల శ్రీనివాస్‌లు పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు గుడేపు యాకన్న, సింగారపు రాజు, మాజీ మండల అధ్యక్షులు మదన్ మోహన్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి రమేష్, బిజెవైఎం మండల అధ్యక్షులు వివాకర్‌రెడ్డి, గ్రామ, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నవ సమాజ నిర్మాణానికి నూతన ఓటర్లే కీలకం

## డాక్టర్ బి.కొండర్‌రావు

గుండాల, ప్రభాతవార్త : డా.బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా కల్పించిన ఓటు హక్కును 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులకు వినియోగించుకోవాలని ప్రపంచ ఓటర్ దినోత్సవం సందర్భంగా డా.ఏపీజే అబ్దుల్‌కలాం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బి.కొండల్‌రావు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక గ్రంథాయలం వద్ద నూతన ఓటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ .. ఇప్పుడు నూతనంగా ఓటు హక్కు నమోదు చేసుకుని గుర్తింపు పొందిన ప్రతి ఒక్కరు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశించిన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు నవ సమాజ నిర్మాణానికి ప్రలోభాలకు లోను కాకుండా ఓటు హక్కును వజ్రాయుధంగా మలుసుకుని సుపరిపాలనను భీజం వేయాలని కోరారు.



# బ్యాంకు లావాదేవిలపై అవగాహన



కొండమల్లేపల్లి,25జనవరి,ప్రభాతవార్త: ప్రతి ఒక్కరూ బ్యాంకు లావాదేవీల పట్ల అవగాహన కలిగి ఉండాలని విద్స్ స్వచ్ఛంధ సంస్థ మండల సమన్వయకర్త గిరి అంకులమ్మ తెలిపారు.బుధవారం ఎస్‌బిఐ సౌజన్యంతో సంస్థ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు.బ్యాంకుల ఖాతాదారులకు అందించే వివిద రకాల సేవలు, భీమా ప్రయోజనాలు, ఏపివై, కెవైసి , సుకన్యసమృద్ధి యోజన తదితర పథకాల గురించి వివరించారు. ఈ సదస్సులో శంకర్ గౌడ్,గిరి , తదితరులు పాల్గొన్నారు.

# ఏసిఏఆర్, సిఆర్‌ఐడిఏ నేషనల్ మెంబర్‌గా చంద్రశేఖర్

నల్లగొండ అర్బన్,25జనవరి, ప్రభాతవార్త: ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్, సంట్రల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఫర్ డ్రైలాండ్ అగ్రికల్చర్ నేషనల్ మెంబర్‌గా బిజెపి రాష్ట్ర నాయకులు వీరెల్లి చంద్రశేఖర్‌ను నియమిస్తూ భారత ప్రభుత్వం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వీరెల్లి చంద్రశేఖర్ మాట్లాడుతూ నామీద నమ్మకం ఉంచిన మెంబర్‌గా నియమించినందుకు అందుకుఅనుగుణంగా దేశ రైతుల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.ఈ సందర్భంగా బిజెపి పార్టీ మంత్రులకు , రాష్ట్ర అధ్యక్షుడికి ప్రధాన కార్యదర్శులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు



# ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నల్లగొండ అర్బన్,25జనవరి, ప్రభాతవార్త: విదేశాలలో విద్యనభ్యసించడానికి ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌పథకం అమలు చేస్తుందని అర్హులైన విద్యార్థులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక దేవరకొండ రోడ్డులోని సెయింట్ ఆల్ఫోన్సెస్ స్కూల్ వద్ద ఓవర్సీస్ స్కాలర్‌షిప్ విద్యా సంస్థను ఆయన ప్రారంభించి మాట్లాడుతూ విదేశాలలో విద్యనభ్యసించడానికి వెళ్లే విద్యార్థులకోసం సహాయ సహకారాలు అందించడానికి నల్లగొండ లో ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌ను ప్రారంభించడం చాలా సంతోషకరం అని, విదేశాలలో విద్యనభ్యసించడానికి విద్యార్థులకు వెసలు బాటు అవుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, కౌన్సిలర్ భవాని గణేష్, మైనార్టీ నాయకులు అహ్మద్ కలీమ్, మౌలానా ఎసాముద్దీన్ ఖాస్మీ, మౌలానా బసీర్, ఉర్దూ ఉపాధ్యాయసంఘం జిల్లా అధ్యక్షులు హబీబ్ మహ్మద్, సంస్థ డైరెక్టర్ ముదస్సిర్ తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన జెడ్పి చైర్మన్

వలిగొండ ప్రభాతవార్త:



మండలంలోని మాందాపురంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు పరీక్ష కేంద్రాన్ని జెడ్పి చైర్మన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ ప్రజలంతా కంటి పరీక్షలు కంటి పరీక్షలు చేయించుకొని కంటి సమస్యలు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సాలిపురం సాగర్‌రెడ్డి, జెడ్పీటిసి వాకిటి పద్మఅనంతరెడ్డి, ఎంపీడీఓ గీతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

వలిగొండ ప్రభాతవార్త:



జిల్లా పరిషత్ నిధులతో చేపట్టిన పనులకు మండలంలోని ఆరూర్, కంచనపల్లి, విదుల్లగూడెం గ్రామాలలో ఒక్కొక్క గ్రామానికి రూ.2లక్షల50వేలు కేటాయించగా, బుధవారం జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, జెడ్పీటిసి వాకిటి పద్మఅనంతరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు చిట్టిడి జయమ్మ, రమావాల కృష్ణారెడ్డి, బొడపట్ల భారతమ్మ, జాన్‌రెడ్డి, ఎంపీడీఓ గీతారెడ్డి, ఎంపీజెసీ గూడూరు వెంకట్‌రెడ్డి, నాయకులు చెరుకు శివయ్య, దేగల పాండు, ఎలిమినేటి సత్యనారాయణ, ముత్యాలు, నర్సింహ పాల్గొన్నారు.

# లైంగిక వేధింపుల బాధితులకు తక్షణ సహాయం

## . జిల్లా ఎస్పీ రెమారాజేశ్వరి



నల్లగొండ అర్బన్,25జనవరి, ప్రభాతవార్త: లైంగిక వేధింపుల ద్వారా మోసపోయిన 10మంది బాధితులకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తక్షణ సహాయం అందజేయడం జరిగిందని జిల్లా ఎస్పీ రెమా రాజేశ్వరి అన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ లైంగిక వేధింపుల కేసులో పట్టణంలోని వివిధ పోలీస్ స్టేషన్‌ల పరిధులలో బాధితులుగా ఉన్న మహిళలకు బుధవారం ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. బాధితులకు భరోసా సెంటర్ ద్వారా ప్రభుత్వ, పోలీస్ సేవలు అందిస్తున్నట్లు, వారికిన్యాయమైన,నైతిక,సాంకేతిక , వైద్య,సమాజిక బద్రత, సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని అన్నారు.ప్రభుత్వం ద్వారా అందవలసిన ఆర్థిక సహాయాన్ని అందించడంలో పోలీస్ శాఖ అన్ని విదాల కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ కెఆర్‌కె. ప్రసాద్‌రావు, షీటీం ఇన్చార్జ్ సిఐ రాజశేఖర్ గౌడ్,ఉమెన్ ఏఎస్ఐ అబేదా, భరోసా సెంటర్ కోఆర్డినేటర్ నళిని పాల్గొన్నారు.

# ఓటు ప్రాధాన్యతపై అవగాహన కల్పించాలి






## జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ

ప్రజాస్వామ్యవ్యవస్థలో ఓటు ప్రాధాన్యత గురించి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించి, అర్హులైన ఓటర్లను ఓటర్ జాబితాలో పేరు నమోదు చేసేలా అవగాహన కలిగించాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్ క్రిష్ణా రెడ్డి సూచించారు. ఓటు ప్రాధాన్యతపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి పేర్కొన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో 13వ జాతీయ ఓటర్ల దినోత్సవం- 2023ను పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ టి.వినయ్ క్రిష్ణా రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాట్లాడుతూ 18 సంవత్సరాలు పూర్తయిన ప్రతిఒక్కరుఓటర్‌గా తమ పేరును నమోదు చేసుకోవాలని కోరారు. ఓటర్‌గా నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరూ ఎన్నికల సందర్భంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని భారతదేశం అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని, ఒక మంచి వ్యక్తిని తమ ప్రతినిధిగా ఎన్నుకునే హక్కుఓటర్‌కు మాత్రమే ఉన్నదని ఆయన గుర్తు చేశారు. ముఖ్యంగా అర్హులైన యువత ప్రతిఒక్కరూ ఓటర్‌గా నమోదు చేసుకోవాలని సూచించారు. పారం 6 ద్వారా ఓటర్‌గా నమోదు చేసుకోడంతోపాటు 6బి ద్వారా ఓటర్ కార్డు కు ఆధార్ అనుసంధానం చేసుకోవాలని సూచించారు. ఎన్నికల సంఘం నుండి రూపొందించిన ఖీమై భారత్ హూ ఖీ పాట ను ఈ సందర్భంగా ప్రదర్శించారు. మనదేశంలో యువత ఎక్కువగా ఉన్నదని, దేశ భవిష్యత్తును నిర్ధారించే హక్కు ప్రతి ఒక్క ఓటర్‌కు ఉన్నదని ఆయన తెలిపారు. ఎన్నికల సమయంలో సి.విజిల్ యాప్‌ను వినియోగించుకొని ఎన్నికల సంబంధిత పిర్యాదులు పై కూడా అవగాహన కలిగించాలని, ఓటర్‌గా నమోదుపై ఈ.అర్.ఓ.లు, తహాశీల్దార్ లు గ్రామాలలో విస్తృత ప్రచారం కల్పించాలని, విద్యా సంస్థల్లో అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. ఓటర్ నమోదుకు ఎన్నికల కమిషన్ సంవత్సరంలో 4 సార్లు అవకాశం కల్పిస్తున్నట్లు, జనవరి 1వ. తేదీన, ఏప్రిల్ 1వ. తేదీన, జూలై 1వ. తేదీన, అక్టోబర్ 1వ తేదీన అవకాశం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఓటుహక్కు వినియోగం పై అందరి చేత ప్రతిజ్ఞచేయించారు. ఈసందర్భంగా 18 సం.లు నిండి ఓటర్‌గా నమోదైన నూతన ఓటర్ లను కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమాలలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బూ గుప్తా, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) భాస్కర్‌రావు, జడ్పిసి.ఈ.ఓ. ప్రేమ్ కరణ్ రెడ్డి, అర్.డి. ఓ.జయచంద్రరెడ్డి జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటే వజ్రాయుధం: ఉపేందర్‌రెడ్డి

ఆలేరుటౌన్, జనవరి 25, ప్రభాతవార్త:




ప్రజాస్వామ్యానికి ఓటే పునాది అని దేశ, రాష్ట్ర భవిష్యత్తులు నిర్ణయించడానికి ఓటు ఉపయోగపడుతుందని, డబ్బుకు మధ్యానికి ఓటు అమ్ము కోకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆలేరు అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి మందడి ఉపేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఆలేరు ఎన్సిసీ, తాశీల్దార్ కార్యాలయం సంయుక్త ఆద్వర్యంలో ఆలేరు ఉన్నత పాఠశాల నుండి పురవీధుల గుండా ఓటు విలువను తెలియజేస్తూ ఎన్సిసీ విద్యార్థులు ర్యాలీ చేపట్టారు. అనంతరం స్థానిక వివేకానంద చౌరస్తాలో మానవహారంగా ఓటర్ల ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఓటర్ల అవగాహన కార్య క్రమంలో ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఓటు చాలా విలువైనదని, ఆ ఓటే మనకు వజ్రాయుధమని, ఓటరుగా ఉన్నందుకు గర్వపడుతూ ప్రతి ఒక్కరు ఓటు వేయాలని, ఆ ఓటు విలువ తెలుసుకోవాని, ఓటు వేయడం పౌరుని బాద్యత అని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక తాహశీల్దార్ రామకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. నారాయణ, ఎన్సిసీ అధికారి దూడల వెంకటేశ్, డిప్యూటి తాసీల్దార్ ఇద్రీస్, హరినాథ్‌రెడ్డి, మంద సోమవారం, సాంబశివ, నవీన్, కాజా అలీ, వేణు, రవికుమార్, కవిత, స్వర్ణలత, లక్ష్మమ్మ, మీరా, మేరీ, స్వరూప రాణి, బొఎల్లోలు తదితరులు పాల్గొన్నారు.

# నామమాత్రంగా ఉర్సు ఉత్సవ ఏర్పాట్లు

## వసతుల కల్పనలో వక్ఫ్‌బోర్డు విఫలం

పాలకవీడు, జనవరి 25 ప్రభాతవార్త

మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే జాన్‌పహాడ్ సైదులు దర్గా ఉరు ్స ఉత్సవాలు నేటి నుండి ప్రారంభం కానున్నాయి. ప్రఖ్యాతి గాంచిన జాన్‌పహాడ్ సైదులు దర్గా ఉర్సు ఉత్సవాలకు ఉమ్మడి తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల్లో సైతం ప్రత్యేక గుర్తింపు ఉంది. నేరేడుచర్ల మండల కేంద్రానికి 25 కిలోమీటర్ల దూరం, పాలకవీడు మండల కేంద్రానికి 13 కిలోమీటర్ల దూరం, నల్లగొ ండ జిల్లా దామరచర్ల మండల కేంద్రానికి 9 కిలోమీటర్ల దూరంలో ఈ దర్గా ఉంది. ముస్లింల దర్గా అయినా ఇక్కడికి 80 శాతం మంది హిందువులే వస్తుంటారు. జాన్‌పాక్ షహీద్ కాలక్రమేణా జాన్‌పాక్ సైదాగా, జాన్‌పహాడ్ సైదులుగా పేరొ ందారు. ఇక్కడ ఏటా జనవరి నెల చివరి శుక్రవారం రోజున ఉర్సు ఉత్సవాలు ప్రారంభమై మూడు రోజులు కొనసాగుతాయి. ఉర్సుకు వచ్చే భక్తులకు పలు సమస్యలు దర్శనమిస్తున్నాయి. సంబంధిత అధికారులు ఏర్పాట్లు పూర్తి చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని పలువురు భక్తులు విమర్శిస్తున్నారు.

### కాంట్రాక్టర్లు లేరు... వక్ఫ్‌బోర్డు అధికారులు పట్టించుకోరు....

నామమాత్ర ఏర్పాట్లతో నేటి నుండి ఉర్సు ఉత్సవాలు ఏర్పాట్లు చేశారు. దర్గా ఉర్సులో ఈ సారి భక్తులకు ఇబ్బందులు తలెత్తితే సహించేది లేదంటూ జిల్లా జాయింట్ కలెక్టర్ మోహన్‌రావు, ఆర్డీవో వెంకారెడ్డిలు వక్ఫ్‌బోర్డు అధికారులు, కాంట్రాక్టర్లను హెచ్చరించినా ఫలితం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. వక్ఫ్‌బోర్డు నుండి ఉర్సు ఉత్సవానికి రూ. 8 లక్షలు మాత్రమే మంజూరు అయ్యాయి. ఆ నిధులు కూడా లడ్డూలు, కొబ్బరికాయలు, ఇతర కాంట్రాక్టర్ల నుండి వసూలు చేసి ఉర్సు ఉత్సవాలు నిర్వహించాలని వక్ఫ్‌బోర్డు నుండి ఆదేశాలు వచ్చినట్లు సమాచారం.

### భారీ బందోబస్తు...





ఉర్సు ఉత్సవాలకు ఈ సారి భారీగా భక్తులు రానుండడంతో పోలీస్‌శాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తుంది. బారికేడ్లు ఏర్పాటు చేస్తున్నారు. వాహనాలను లోనికి అనుమతించరు. పార్కింగ్ స్థలాల్లోనే ప్రైవేట్ వాహనాలను నిలిపివేయనున్నారు. గంధం ఊరేగింపు రోజు ద్విచక్రవాహనాలను కూడా అనుమతించరు. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, విఐపిలను మాత్రమే అనుమతించేందుకు పోలీసులు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నారు. జాన్‌పహాడ్ దర్గాకు ఇరువైపులా దామరచర్ల వైపు, నేరేడుచర్ల వైపు 13 ఎకరాల్లో పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేశారు.

### అదనపు ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు...

మూడు రోజుల పాటు ఉర్సుకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకు ండా రాత్రిపూట నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండేందుకు గాను ట్రాన్స్‌కో అధికారులు ప్రత్యేక ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేస్తున్నారు. సాంకేతిక లోపం ఏర్పడితే అదనపు ట్రాన్స్‌ఫార మ్‌ర్‌లతో పాటు సిబ్బందిని అందుబాటులో ఉంచారు.

### తాత్కాలిక మరుగుదొడ్ల నిర్మాణం...

భక్తులకు మరుగుదొడ్లు భారీ మొత్తంలో ఏర్పాటు చేయాలని అధికారుల ఆదేశాల మేరకు 20 తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేశారు. డెక్కన్ సిమెంట్ యాజమాన్యం సహకారంతో పనులు వేగవంతం చేశారు.

### వైద్య శిబిరాలు ఏర్పాటు...

జాన్‌పహాడ్ దర్గా పరిసరాల్లో రెండు చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి భక్తులకు కావాల్సిన మందులు సరఫరా చేయనున్నారు. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్‌లను కూడా సిద్ధం చేశారు.

### వక్ఫ్‌బోర్డు అధికారుల్లో మార్పు వచ్చేనా?

ఇటీవల జరిగిన వక్ఫ్‌బోర్డు సమావేశంలో జెసి మోహన్‌రావు అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అయినప్పటికీ వక్ఫ్‌బోర్డు అధికారుల్లో మానర్పు రాలేదు. ప్రతి ఏటా కోట్లాది రూపాయలు కాంట్రాక్టులు వక్ఫ్‌బోర్డుకు వస్తున్నా పట్టుమని రూ. 10 లక్షలు కూడా దర్గా అభివృద్ధికి ఖర్చు చేయకపోవడంతో భక్తులు ప్రతి ఏటా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉర్సు సమయంలో ఏదో ఒకసారి సమావేశం నిర్వహించి ఉర్సు మమ అనిపించి చేతులు దులుపుకుంటున్నారు తప్ప శాశ్వత నిర్మాణాలు, టాయిలెట్లు, స్నానపు గదుల నిర్మాణం, తాగు నీటి సరఫరా వంటివి చేపట్టకపోవడం విమర్శలకు తావిస్తుంది. భక్తుల నుండి కోట్లాది రూపాయలు కొల్లగొడుతున్నారు. వసతుల కల్పనలో మాత్రం ఎందుకు పట్టించుకోవడం లేదన్న విమర్శలకు ప్రతి ఏటా జవాబు రాని ప్రశ్నగానే మిగిలిపోతుంది. ఇన్ని సమస్యల మధ్య ఈ స ంవత్సరం ఉర్సు ఉత్సవం సజావుగా సాగేనా అని పలువురు ప్రశ్నిస్తున్నారు.

వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
నల్గొండ జిల్లా :
యాదగిరి గుట్ట, యాదాద్రి,
భువనగిరి, భువనగిరి టౌన్,
భువనగిరి రూరల్, భువనగిరి క్రైం
సంప్రదించాల్సిన చిరునామా
జె వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364